## అగ్ని ప్రమాదాలు పునరావృతం కాకుండా కట్టుదిట్టమైన చర్యలు

రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖామాత్యులు తుమ్మల నాగేశ్వర రావు

- 100 కోట్లతో ఖమ్మం మార్కెట్ ఆధునీకరణ ప్రణాళికలు
- మద్దులపల్లి మార్కెట్ నిర్మాణంతో ఖమ్మం మార్కెట్ పై ఒత్తిడి తగ్గుదల
- ప్రపంచంలోనే మేటి మార్కెట్ హైదరాబాదులో నిర్మాణానికి ప్రణాళిక
- బుధవారం రాత్రి జరిగిన అగ్ని ప్రమాద ఘటన స్థలాన్ని జిల్లా కలెక్టర్, సీపీ లతో కలిసి సందర్శించిన మంత్రి తుమ్మల



7వ పేజీలో...


# సూర్య

మేటి దినపత్రిక

www.suryaa.com

18వ వసంతంలోకి...




శుక్రవారం 17, జనవరి 2025 | 8 పేజీలు


# ఈ నెల 23న కొత్తగూడెం ఎయిర్ పోర్టు స్థల పరిశీలనకు కేంద్రబృందం రాక

- గ్రీన్ ఫీల్డ్ విమానాశ్రయ ఏర్పాటు సాధ్యాసాధ్యాల పరిశీలన
- పాల్వంచ, కొత్తగూడెంలో పలు ప్రాంతాలలో పర్యటన



భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో,సూర్య (మేజర్ న్యూస్)- ఈనెల 20న ఎయిర్ పోర్టు స్థల పరిశీలన కోసం రావాల్సిన 23వ తేదీన పర్యటిస్తుందని మంత్రి తుమ్మల తెలియచేశారు. బుధవారం కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడుతో చరవాణిలో కేంద్ర బృంద పర్యటన కోసం చర్యలు తీసుకోవాలని కోరగా, ఈ నెల 23న జిల్లాకి బృందాన్ని పంపించేల చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారని, ఈ బృందం పాల్వంచ కొత్తగూడెం ప్రాంతాలలో పర్యటిస్తారని రాష్ట్ర వ్యవసాయ శాఖ మాత్యులు తుమ్మల నాగేశ్వరరావు వెల్లడించారు. కొత్తగూడెం పాల్వంచ పరిధిలోని పరిసర ప్రాంతాల్లో ఎయిర్ పోర్టు నిర్మాణం కోసం పలు భూములు గుర్తించామని అక్కడ సర్వే నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని ఇటీవల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడుకు లేఖ రాశారు.

2లో


# సూపర్ పోలీస్

## ఎస్ఐ కె.వెంకటేష్



- పెనుబల్లి మండలంలో ఊసేలేని కోడి పందాలు, పేకాట
- పెనుబల్లి మండలంలో కోడిపందాల నిషేధం పూర్తిస్థాయి అమలు
- ఆంధ్ర సరిహద్దు గ్రామాల్లో ప్రత్యేక చెక్ పోస్ట్ లు... తనిఖీలు
- కోడిపందాలపై పోలీసుల ఉక్కు పాదం





పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్ : తెలంగాణ రాష్ట్రంలో ఉన్న కోడిపందాల నిర్వహణ నిషేధాన్ని పెనుబల్లి మండలంలో పక్కాగా అమలు చేశారు వియ్యం బంజర పోలీసులు. సిపి ఆదేశాలతో సత్తుపల్లి రూరల్ సీఐ ముత్తులింగం పర్యవేక్షణలో వియ్యం బంజర్ ఎస్సై కే. వెంకటేష్ ఆధ్వర్యంలో టాస్క్ ఫోర్స్ పోలీసులతో డ్రోన్ కెమెరాలతో నిఘాలు ఏర్పాటు చేసి పటిష్ట చర్యలను చేపట్టారు. సంక్రాంతి పండుగ అంటేనే కోడిపందాలు గుర్తుకొస్తాయి. ఏపీలో కోడిపందాలపై ఆంక్షలు ఉన్నప్పటికీ కోడిపందాల బరులను భారీ స్థాయి ఏర్పాట్లతో కోడి పందాలు నిర్వహించారు. పెనుబల్లి మండలం ఆంధ్ర తెలంగాణ సరిహద్దు మండలంగా ఉండడంతో ఆంధ్ర సరిహద్దు ప్రాంతం తిరువూరు, కాకర్ల వంటి గ్రామాల్లో జరిగే కోడిపందాలలో పెనుబల్లి మండలం, చంద్రుగొండ, కొత్తగూడెం, అన్నపురెడ్డిపల్లి మండల ప్రాంతాల గ్రామాల పందెం రాయుళ్లు వియ్యం బంజర్ మీదుగా తిరువూరు చుట్టుపక్కలజరిగే కోడి పందాల్లో పాల్గొంటారు.

2లో

# పేదలకు "సూర్య" అండగా నిలవాలి

మధిర మండల తాసిల్దార్ రాళ్లబండి రాంబాబు

మధిర సూర్య మేజర్ న్యూస్ : పేద ప్రజలకు అండగా నిలుస్తూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం సూర్య దినపత్రిక పని చేయాలని మధిర మండల తాసిల్దార్ రాళ్ల బండి రాంబాబు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సూరంశెట్టి కిషోర్ అన్నారు.

2లో



## సూర్య పత్రిక క్యాలెండర్‌ను ఆవిష్కరించిన తహసిల్దార్ కరుణశ్రీ..



2లో

కూసుమంచి సూర్య మేజర్ న్యూస్ : సూర్య తెలుగు దినపత్రిక నూతన సంవత్సర క్యాలెండర్ ను గురువారం కూసుమంచి మండల తహసీల్దార్ కరుణశ్రీ, సీనియర్ జర్నలిస్టుల సమక్షంలో నూతన క్యాలెండర్‌ను ఆవిష్కరించారు.

## సంక్షేమ పథకాలు పేద ప్రజలకు అందించేందుకు కృషి చేయాలి

ఐటీడీఏ పీవో బి రాహుల్



2లో

బూర్గంపాడు, సూర్య (మేజర్‌న్యూస్)- తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇల్లు వంటి పథకాలు దారిద్రరేఖకు దిగువన ఉన్న నిరుపేద కుటుంబాల వారిని గుర్తించి అందరికీ అందేలా సంబంధిత రెవెన్యూ సిబ్బంది ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి, గ్రామపంచాయతీ స్పెషల్ ఆఫీసర్ బి రాహుల్ అన్నారు.

# ఈ నెల 23న కొత్తగూడెం ఎయిర్ పోర్టు స్థల పరిశీలనకు కేంద్రబృందం రాక

మొదటి పేజీ తరువాయి

అంతేకాకుండా ఈ సర్వే కోసం నిధులు కూడా మంజూరయ్యాయని (జీవో నెం.5, తేది:04.01.2025 జతచేయడమైనది), అలాగే జిల్లాలో గ్రీన్ ఫీల్డ్ విమానాశ్రయానికి పలు అనువైన ప్రాంతాలను గుర్తించామని, ఆ ప్రాంతాల సాధ్యాసాధ్యాలు నిర్ధారించేలా సర్వే వెంటనే చేపట్టాలని కోరారు.

### 23న ప్రత్యేక బృందం జిల్లాలో పర్యటన...

మంత్రి తుమ్మల విజ్ఞప్తి మేరకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో విమానాశ్రయ ఏర్పాటు సాధ్యాసాధ్యాల పరిశీలనకు 6గురు సభ్యుల ప్రత్యేక బృందం వస్తున్నట్లు వెల్లడించారు. ఈ బృందంలో ఏరో ప్లానింగ్ ఇంజనీర్అబ్దుల్ అజీజ్, అర్క్ టెక్ మహ్మద్ సఖీబ్, ఆపరేషన్స్ ఇంజనీర్ ప్రశాంత్ గుప్తా, సి.ఎన్.ఎస్ ఆర్. దివాకర్, ఇంజనీర్ మనీష్ జోన్వాల్,ఎఫ్.పి.డి ప్రవీణ్ ఉన్ని కృష్ణన్ వస్తున్నట్టు తెలిపారు.ఈ బృందం పర్యటనకు కావలసిన అన్ని ఏర్పాట్లు చూడాలని, వారు కోరిన రెవిన్యూ డిపార్ట్ మెంట్ (భూ సేకరణ), ఫారెస్ట్, వాటర్ రిసోర్సెస్ మరియు ఏవియేషన్ బృందాన్ని వారికి అందుబాటులో ఉంచేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ని మంత్రి తుమ్మల ఆదేశించారు. వారి పర్యటనలో భాగంగా సదరు బృందానికి వారు కోరిన సమాచారం ఇచ్చేలా సంబంధిత విభాగాలు సిద్ధంగా ఉండాలని, వారి పర్యటనకు కావాల్సిన ఏర్పాట్లను రెవెన్యూ యంత్రాంగం సిద్ధం చేయాలని కోరారు.

### విమానాశ్రయం తో రూపురేఖలు మారనున్న కొత్తగూడెం...

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో విమానాశ్రయం నిర్మాణానికి వేగంగా అడుగులు పడుతున్నాయని మంత్రి తుమ్మల పేర్కొన్నారు. విమానాశ్రయం ఏర్పాటుతో కొత్తగూడెం పాల్వంచ ప్రాంతాల రూపు రేఖలు మారుతాయన్నారు. వేలాదిమంది యువతకు ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని మంత్రి పేర్కొన్నారు. వాణిజ్యపరంగా, పర్యాటకపరంగా, పారిశ్రామికపరంగా జిల్లా అభివృద్ధికి విమానాశ్రయం ఎంతో దోహదం చేస్తుందన్నారు. దక్షిణయోధ్యగా పేరొందిన భద్రాచలం ప్రాంతానికి దేశ విదేశాల నుంచి పర్యాటకులు సైతం వచ్చేందుకు ఈ విమానాశ్రయం ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు.

### కేంద్ర పౌరవిమానయాన శాఖ మంత్రికి ప్రత్యేక ధన్యవాదాలు...

జిల్లాలో విమానాశ్రయం ఏర్పాటు కోసం సహకరిస్తున్న కేంద్ర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. రోడ్లు, భవనాల శాఖ మంత్రివర్యులు అడిగిన వెంటనే నిధులు మంజూరు చేశారని, అభివృద్ధే లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం పనిచేస్తుందన్నారు.

# పేదలకు “సూర్య” అండగా నిలవాలి

మొదటి పేజీ తరువాయి

గురువారం స్థానిక తాసిల్దార్ కార్యాలయంలో మధిర నియోజకవర్గం సూర్యా పత్రిక ప్రతినిధి సుంకర సీతారాం నేతృత్వంలో 2025 సంవత్సర సూర్య దినపత్రిక క్యాలెండర్ ఆవిష్కరణ జరిగింది. ఈ సందర్భంగా తాసిల్దార్ రాంబాబు మాట్లాడుతూ.. సూర్య దినపత్రిక యాజమాన్యానికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. పేద ప్రజలకు నిత్యం సూర్య యాజమాన్యం అండగా ఉండాలని ఆయన కోరారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం సూర్య ప్రతినిధులు ముందడుగు వేయాలని ప్రజా సమస్యలను ప్రభుత్వానికి చేరేలా చూడాలని అన్నారు. మీడియా ప్రతినిధులకు ఆయన నూతన సంవత్సర మరియు సంక్రాంతి శుభాకాంక్షలుతెలిపారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సురంశెట్టి కిషోర్ మాట్లాడుతూ.. ఎల్లప్పుడు వాస్తవాలను ప్రతిబింబించాలని వాస్తవాలు రాయాలని సూచించారు. పేద ప్రజల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తున్న సూర్య దినపత్రిక నియోజకవర్గ మండల ప్రతినిధులకు కూడా ఆయన శుభాకాంక్షలు తెలిపారు. ప్రభుత్వపరంగా సూర్య దినపత్రికకు తమ వంతు సహకారం ఉంటుందని అన్నారు. ఈ క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ , సైదిల్లీపురం మాజీ సర్పంచ్ పులిబండ్ల చిట్టిబాబు, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు నిడమానూరి వంశీ మరియు మీడియా మిత్రులు ముప్పా రామకృష్ణ,నాళ్ళ శ్రీనివాసరావు, తలారి రమేష్ పార్షపు అరుణ్, యడవల్లి శ్రీధర్, పశుపులేటి శ్రీనివాసరావు, పల్లపోతుల ప్రసాదరావు, మహంకాళి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# సూర్య పత్రిక క్యాలెండర్ను అవిష్కరించిన తహసిల్దార్ కరుణశ్రీ

మొదటి పేజీ తరువాయి

ఈ సందర్భంగా తహసిల్దార్ కరుణశ్రీ మాట్లాడుతూ సూర్య తెలుగు దినపత్రిక యాజమాన్యంకు , పాఠకులకు, రిపోర్టర్స్కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. పాలేరు నియోజకవర్గ ప్రజలందరికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ప్రజా సమస్యలను పరిష్కారం కోసం ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిగా జర్నలిస్టులు వార్తలు రాయాలని కోరారు. వార్తల్లో వాస్తవాలు రాయాలని, మంచి వార్తలు రాస్తూ ప్రజల మన్ననలను పొందాలని కోరారు. మీడియా వారికి కచ్చితంగా అన్ని రకాలుగా ప్రజల తరుపున సహాయసహాకారాలను అందిస్తామని, ఏదైనా ప్రజల సమస్యలను గుర్తించి తమ దృష్టికి తీసుకువస్తే కచ్చితంగా పరిష్కరిస్తామని హామి నిచ్చారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్ట్ పెంద్ర అంజయ్య, సూర్య పత్రిక కూసుమంచి మండలం రిపోర్టర్ ఇరుగు శ్రీనివాస్, జర్నలిస్టులు కొండా శ్రీనివాస్ రావు, మల్సూరు, వెంకటేశ్వర్లు, సిబ్బంది నరేందర్ , రాజేష్, ఉపేందర్, తదితరులు పాల్గొన్నారు.

# సూపర్ పోలీస్ ఎస్ఐ కె.వెంకటేష్



మొదటి పేజీ తరువాయి

తిరువూరు చుట్టుప్రక్కల జరిగే కోడిపందాలలో అధిక శాతం తెలంగాణ ప్రాంత పందెం రాయుళ్లు పాల్గొంటారు. గతంలో పెనుబల్లి మండలంలో మారుమూల గ్రామ ప్రాంతాల్లో పోలీసులు కళ్ళు కప్పి కోడిపందాలు నిర్వహిస్తూ ఉండేవారు. కానీ ఈ సంవత్సరం ఏ ఒక్క మారుమూల ప్రాంతంలో కూడా కోడిపందాలు జరిగాయి అన్న ఊంసే లేకుండా పోయింది. అందుకు కారణం వియ్యం బంజర ఎస్ ఐ కే వెంకటేష్ తన సిబ్బందితో గట్టి నిగ పటిష్ట చర్యలు తీసుకోవడమే. ముందస్తుగా టాస్క్ ఫోర్స్ పోలీసులు, సిబ్బందితో డ్రోన్ కెమెరాలతో కోడిపందాల స్థావరాలు గుర్తించి, కోడిపందాలు నిర్వహించినా.. సహకరించిన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరికలు జారీ చేయడం, అనుమానిత ప్రాంతాల్లో గట్టి నిఘాను ఏర్పాటుచేసి, బైండ్వర్ కేసులు నమోదు చేసి పెనుబల్లి మండలంలో ఎక్కడ కోడి పందాలు జరగకుండా నిలువరించడంలో వియ్యం బంజర పోలీసులు విజయం సాధించారు. సంక్రాంతి పండుగ మూడు రోజులు ఎస్సై కే. వెంకటేష్ సిబ్బందితో అంతర్రాష్ట్ర సరిహద్దు గ్రామాలు ముత్తగూడెం, ఇతర గ్రామాలలో ప్రత్యేక చెక్ పోస్టు ఏర్పాటుచేసి తనిఖీలు చేసి తెలంగాణ ప్రాంతం నుండి వెళ్లే పందెం రాయుళ్లను నిలువరించారు. కొందరు పందెం రాయులను అదుపులోకి తీసుకొని వారికి కోడిపందాల నిషేధంపై అవగాహన కల్పించారు. ఒక ప్రక్క శాంతిభద్రతలు పరివేక్షిస్తూ మరో పక్క కోడి పందాలు నిర్వహణపై నిఘా పర్యవేక్షణలో క్షణక్షణం పర్యవేక్షిస్తూ కోడిపందాల నిర్వాహకులకు పందెం రాయుళ్లకు గుబులు రేకెత్తించారు. కోడిపందాలపై, పేకాట నిషేధ క్రీడలపై చైతన్యవంతం కలిగించి పెనుబల్లి మండలంలో కోడిపందాల నిషేధాన్ని పూర్తిస్థాయిలో అమలు చేసేందుకు పటిష్ట నిఘాతో అన్ని విధాలుగా పోలీస్ చర్యలు చేపట్టారు. మానవతావాదులు, మేధావులు, సామాజికవేత్తలు, జంతు, పక్షుల ప్రేమికులు, ప్రజల ప్రశంసలను ఏం బంజర పోలీసులు పొందారు. కోడి పందాలు జూదాలను నిలువరించడంలో పోలీసు సిబ్బంది ఎస్ రాజమల్లు, బి. వెంకటేశ్వరరావు, ఎస్.కె మజీద్ భాషా, సిహెచ్ వెంకటేశ్వర్లు, కే సురేష్, రంగారావు, లక్ష్మీ ప్రసన్న సిబ్బంది పాల్గొన్నారు. శాంతి భద్రతలు కాపాడుతూ.. క్రైమ్ రేటుని తగ్గిస్తూ.. కోడిపందాలు, పేకాట, గంజా వంటి చట్ట వ్యతిరేక చర్యలు జరగకుండా పటిష్ట చర్యలు చేపట్టిన వియం బంజర్ ఎస్ ఐ కే. వెంకటేష్ ని శభాష్ పోలీస్ అంటూ “సూపర్ పోలీస్”గా అభివర్ణిస్తూ అభినందిస్తున్నారు పెనుబల్లి మండల ప్రజలు.

# సంక్షేమ పథకాలు పేద ప్రజలకు అందించేందుకు కృషి చేయాలి : ఐటీడీఏ పీవో బి రాహుల్

మొదటి పేజీ తరువాయి

గురువారం సారపాక గ్రామపంచాయతీ లోనీ పాత సారపాక, కండక్ట్ కాలనీ లోని ప్రజా పాలనలో ఈ నాలుగు పథకాల కోసం దరఖాస్తు చేసుకొన్న లబ్ధిదారుల జాబితా ప్రకారము ఆయన పరిశీలించారు. ముందుగా రేషన్ కార్డు కొరకు దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారుల ఇండ్లకు వెళ్లి వారి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నిరుపేదలైన కుటుంబాలకు ఆహార భద్రత కార్డు అందించడానికి ప్రభుత్వం సంకల్పించి నందున ప్రజా పాలనలో రేషన్ కార్డుల కొరకు దరఖాస్తులు చేసుకున్న నిరుపేద కుటుంబాల వారి ఇండ్లకు వెళ్లి రేషన్ కార్డులు సర్వే చేసే సమయంలో ఖచ్చితమైన నిబంధనలు ప్రకారము ఇంటి యజమానులను అన్ని వివరాలు అడిగి తెలుసుకున్న తర్వాతనే పూర్తిస్థాయిలో వారు వివరాలు పొందుపరచాలని, రేషన్ కార్డు అర్హత కొరకు తప్పనిసరిగా పల్లె ప్రాంతాలలో ప్రతి కుటుంబానికి సంవత్సరా ఆదాయం రూ 1,లక్ష 50వేలు మించకూడదని, పట్టణ ప్రాంతాలలో రూ 2 లక్షలు, అంతకంటే తక్కువ ఉన్నవారిని, సాగు చేసుకునే పంట భూమి మాగాణి 3.5 ఎకరాలు మెట్ట 7.5 ఎకరాలు లోపు ఉండాలని అలాగే పక్కా ఇల్లు లేని వారు మరియు రోజువారి కూలి పనులు చేసుకుని జీవించే కుటుంబాలు తప్పనిసరిగా అర్హత కలిగిన ఏ కుటుంబం కార్డును కోల్పోకుండా రేషన్ కార్డు జాబితాలో ఉండాలన్నారు. కులగణన సర్వే ఆధారంగా తయారుచేసిన రేషన్ కార్డు లేని పేద కుటుంబాల వారు మాత్రమే ఉండాలని, భూములు, ఆదాయం సంబంధించిన ధ్రువీకరణ పత్రాలు రెవిన్యూ ఇన్స్పెక్టర్ ద్వారా గుర్తించాలని, రేషన్ కార్డు ఒకే వ్యక్తికి ఒకచోట మాత్రమే ఉండాలని, పేదలలో అత్యంత అర్హులైన భూమిలేని వ్యక్తులు, వితంతువులు లేదా ఒంటరి మహిళ నేతృత్వంలోని గృహాలు, ప్రాణాంతక అనారోగ్యంతో ఉన్న కుటుంబాలు, హెచ్ఐవి రోగులు, కుష్టు వ్యాధిగ్రస్తుల కుటుంబాలకు తప్పనిసరిగా గుర్తించాలని అన్నారు. అనంతరం రెడ్డిపాలెంలోని ప్రభుత్వ భూమిని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ ఏవో శంకర్, సెక్రటరీ బాలయ్య, ఏ ఎస్ ఓ ప్రదీప్, సారపాక ఈవో మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# పొదేం వీరయ్యను కలిసిన మండల కాంగ్రెస్ నాయకులు



**జూలూరుపాడు,సూర్య(మేజర్ న్యూస్) :** తెలంగాణ అటవీ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్, భద్రాచలం మాజీ ఎమ్మెల్యే పోదేం వీరయ్యను జూలూరుపాడు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆయనను భద్రాచలంలోని నివాసంలొ మర్యాద పూర్వకంగా కలిసారు. తెలంగాణ రాష్ట్ర అటవీ అభివృద్ధి శాఖ కార్పొరేషన్ చైర్మన్ పోదేం వీరయ్య ను శాలువాతో ఘనంగా సత్కరించారు. జూలూరుపాడు మండలంలోని రాజకీయ పరిణామాలను అడిగి తెలుసుకున్నారు.కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం కష్టపడిన ప్రతి ఒక్కరికి తగిన గుర్తింపు లభిస్తుందని,స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధంగా ఉండాలని, పార్టీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా పని చెయ్యాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాలోత్ మంగీలాల్ నాయక్, భద్రాద్రి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఓబీసీ సెల్ అధ్యక్షులు అల్లాడి నరసింహారావు, మండల ఉపాధ్యక్షులు లకావత్ లచ్చు నాయక్,మండల ఓబీసీ సెల్ అధ్యక్షులు గోపు రామకృష్ణ,మండల సేవాదళ్ అధ్యక్షులు వాంకుడోత్ కిషన్ నాయక్,కోర్రా రవి చందర్ తదితరులు పాల్గొన్నారు.

# లక్ష డప్పులు వేల గొంతులు సన్నాహక సభలో జిల్లా ఎమ్మార్పీఎస్ నాయకులు




**పాల్వంచ,సూర్య(మేజర్ న్యూస్):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ లారీ అసోసియేషన్ హాల్లో గురువారం ఎమ్మార్పీఎస్ వేల గొంతుకలు లక్ష డప్పులు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సన్నాహక సభలో పాల్గొన్న ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఫిబ్రవరి 7 తేదీన జరగబోయే లక్ష డబ్బులు వేల గొంతుల కార్యక్రమానికి ఉద్దేశించి ఎస్సీ వర్గీకరణ కొరకు నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడు మంద కృష్ణ మాదిగ హాజరు కానున్నారని తెలిపారు. ఈ సభకు సంఘీభావంగా జిల్లా ఎమ్మార్పీఎస్ నాయకులు ఇనిగాల మొగిలి, పుల్లూరి కుమార్, కాకటి బాబు, కొప్పుల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు అందేలా చూడాలి





## ఈనెల 21 నుండి 23 వరకు గ్రామ సభలు

## మండల పరిషత్ అభివృద్ధి అధికారి మహాలక్ష్మి

**అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్) –** తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ఇందిరమ్మ ఇల్లు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు, అర్హులందరికీ అందేలా చూడాలని మండల పరిషత్ అభివృద్ధి అధికారి కావూరి మహాలక్ష్మి పేర్కొన్నారు. గురువారం ఎంపీడీవో కార్యాలయంలో ఆమె ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు గురించి అధికారులతో సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులందరి సర్వేను అధికారులు ఈనెల 19వ తేదీలోపు పటిష్ట కార్యచరణతో పూర్తి చేయాలని, 21, 22, 23 తేదీలలో గ్రామసభలు నిర్వహించి ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్ధిదారుల వివరాలు వెల్లడించాలని, అభ్యంతరాలను స్వీకరించడం జరుగుతుందన్నారు. ఈ మూడు రోజులు పాటు జరిగే గ్రామసభలకు మండల ప్రజలు సహకరించాలని కోరారు. గ్రామ సభల గురించి ప్రజలకు తెలిసేలా సాటింపు వేయించాలని పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. సంక్షేమ పథకాల గురించి, గ్రామాల్లో వస్తున్న అపోహలు నమ్మి మోసపోవద్దని, సందేహాలు నివృత్తి చేసుకోవడానికి పంచాయతీ కార్యదర్శులను సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రత్యేక అధికారి సఫిరుద్దీన్, తహశీల్దార్ దోమల జగదీశ్వర ప్రసాద్, మండల పంచాయతీరాజ్ అధికారి షేక్ షాబ్నా, మండల వ్యవసాయ శాఖ అధికారి జి అనుష, పంచాయతీ కార్యదర్శులు,ఉపాధి హామీ అధికారులు, రెవిన్యూ శాఖ అధికారులు వ్యవసాయ శాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# సమాన పనికి సమాన వేతనం ఎందుకు అమలు చేయరు?

## ప్రశ్నించిన టియుసిఐ



**ఇల్లందుటౌన్,సూర్య (మేజర్ న్యూస్)** తెలంగాణ ప్రగతిశీల మున్సిపల్ వర్కర్స్ యూనియన్, (టి యు సి ఐ ) (అనుబంధం) ఆధ్వర్యంలో గురువారంఇల్లందు మున్సిపల్ కార్యాలయం సీతారామ టాకీస్ ఫిల్టర్ బెడ్ మున్సిపల్ మస్టర్ అడ్డాల వద్ద జరిగిన తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ 2వ మహాసభ ప్రచార కరపత్రాలను ఐదు అడ్డాలమీద ఆవిష్కరించారు. అనంతరం జిల్లా కార్యదర్శి షేక్ యాకుబ్ షావలి, ఇల్లందు ఏరియా కార్యదర్శి మల్లెల వెంకటేశ్వర్లు పాల్గొని మాట్లాడుతూ దేశ ప్రధాని, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంట్రాక్టు కార్మికులను పర్మినెంట్ చేయలేమని, ఇందుకు అనుకూలంగా కోర్టు తీర్పు ఇచ్చింది అని సన్నాయి నొక్కులు నొక్కుతున్నారని విమర్శించారు. రాజ్యాంగం మీద ప్రమాణం చేసిన ప్రధానమంత్రి, ముఖ్యమంత్రి రాగ ద్వేశాలకు అతీతంగా కులాల మతాలకతీతంగా చట్టాలను గౌరవిస్త మనీ కాపాడుతామని ప్రమాణం చేసిన వ్యక్తులు నేడు భారతదేశంలోని అత్యున్నత న్యాయస్థానం సుప్రీం కోర్టు 2016 అక్టోబర్ 17 న పర్మినెంట్ పని ప్రదేశాలలో పని చేస్తున్నటువంటి పర్మినెంట్ కాంట్రాక్టు కార్మికులు ఒకే రకమైన పనులు చేస్తున్నప్పుడు ఒకే విధమైన వేతనం ఇవ్వాలని పనిలో తేడా లేనప్పుడు వేతనంలో తేడా ఎందుకని ముగ్గురు జడ్జిలు 108 పేజీల తీర్పునిస్తే దేశ ప్రధాని గానివ్వండి రాష్ట్రగత ముఖ్యమంత్రులు గానివ్వండి ఎందుకు పర్మినెంట్ చేయలేదని వారు ప్రశ్నించారు. వీరు పరిపాలనకు వచ్చినప్పటికీ జీఎస్టీ సేల్ పన్నుల మీద పన్నులు వేస్తు ముద్దు ముద్దు పేర్లు చెప్పి ఇవ్వాల పది రూపాయల వస్తువు 100 రూపాయలకు అమ్ముతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ అధిక ధరలకు హద్దు లేకుండా పోయిందని ఆపే వారే లేకుండా పోయారని ఆవేదన వ్యక్తం చేశారు. తక్కువ వేతనాలతో పని చేస్తున్న కార్మికులు పెరుగుతున్న నిత్యవసర వస్తువుల ధరలకు అనుగుణంగా వేతనాలు పెరగకపోవడం వలన ఇవాళ పౌష్టిక ఆహారం తెచ్చి తినిపించ లేక కార్మికుల కుటుంబాల భార్య పిల్లలు రక్తహీనులుగా బలహీనులుగా తయారవుతున్నారని ఆ వేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా కార్మికులకు కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని ఈ నెల 19న తెలంగాణ మున్సిపల్ రాష్ట్ర రెండవ మహాసభ మహబూబాబాద్ లో జరుగుతుందని ఈ మహాసభలో మున్సిపల్ కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని మున్సిపల్ కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జలంధర్ రెడ్డి వెంకన్న ఉమా సంధ్య వరలక్ష్మి నాగమణి, కుమార్ భారతి, భూలక్ష్మి, మీనా కృష్ణవేణి, ఫయాజ్ రాజేష్ గురునాథం, నందు, రాజమ్మ, పద్మ, రాజు, రఫీ, రాజేష్, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

# ఓసి నిర్వాసితులకు పునరావాసం కల్పించాలని ఎమ్మెల్యే కోరంకు వినతి

## కే. సారయ్య అబ్దుల్ నబీ

**ఇల్లందు టౌన్, సూర్య (మేజర్ న్యూస్) :** ఇల్లందు జే కే 5 ఎక్స్టెన్షన్ ఓసి నిర్వాసితులకు పునరావాసం కల్పించాలని గురువారం ఇల్లెందు ఎమ్మెల్యే కోరం కనకయ్యకు తన ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గురువారం అఖిలపక్షం నాయకులు వినతి పత్రాన్ని అందించారు.ఈ సందర్భంగా అఖిలపక్ష సిపిఐ నాయకులు కే. సారయ్య సిపిఎం నాయకులు అబ్దుల్ నబీ మాట్లాడుతూ ఇల్లందు జే కే 5 ఓపెన్ కాస్ట్ విస్తరణ చేస్తున్న నేపథ్యంలో విజయలక్ష్మి నగర్, తిలక్ నగర్ పంచాయితీలలో ఇండ్లు, ఇళ్ల స్థలాలు వ్యవసాయ సాగుభూములు కోల్పోతున్న నిర్వాసితులకు భూ నిర్వాసిత చట్టం 2013 ప్రకారం పరిహారం చెల్లించాలని కోరారు. ఓ సి ప్రభావిత ప్రాంతంలో సింగరేణి సీ ఎస్ ఆర్ నిధులు వెచ్చించి అభివృద్ధి పర్చాలని, పూర్తిగా నిర్వాసితులైన వారికి 21పిట్ సింగరేణి ఎక్స్క్లూసివ్ మ్యాగ్జిన్ ప్రాంతంలో ఇండ్లు నిర్మించి ఇవ్వాలని తెలిపారు. 21పిట్ క్వార్టర్స్ లో నివసిస్తున్న వారికి,స్వంత స్థలాలు, ఇళ్ళు ఉన్నవారికి పట్టాలిచ్చి, ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని, త్రాగునీరు, రోడ్లు, సైడ్ కాలువలు పారిశుద్ధ్య పనులు చేపట్టాలని, మెరుగైన ప్యాకేజీ కోసం కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి ఇక్కడి ప్రజలకు నిర్వాసితులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని 21 పిట్ అఖిలపక్షం ఆధ్వర్యంలో స్థానిక శాసనసభ్యులు కోరం కనకయ్య వినతి



పత్రం అందజేసినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా నాయకులు స్థానిక తాజా మాజీ ఎంపీటీసీ పూణేమ్ సురేందర్, సిపిఐ నాయకులు మంచాల వెంకటేశ్వర్లు, వడ్ల శ్రీనివాస్ సూరపాక సత్యనారాయణ, కాంగ్రెస్ నేతలు ఎట్టి హరికృష్ణ, దనసరి రాజు, టీ డీ పీ క్లింట్ రోచ్, గూళ్ళ మొగిలి, బీఆర్ఎస్ నేత సదరం మహేష్, సీపీఐ ఎం ఎల్ న్యూ డెమోక్రసీ లాలు, గూళ్ళ సదయ్య,సుందర్ తదితరులు పాల్గొన్నారు.

# క్రికెట్ టోర్నమెంట్ టీంకి బహుమతులు అందజేసిన ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు



**అశ్వాపురం సూర్య (మేజర్ న్యూస్)–** మండలం పరిధిలో చింతిరియాల గ్రామపంచాయితీ పరిధిలోని కట్టం వారి గూడెంలో యూత్ సభ్యుల ఆధ్వర్యంలో నిర్వహించిన అల్లూరి సీతారామరాజు మూడో క్రికెట్ టోర్నమెంట్ ఫైనల్‌కి ముఖ్యఅతిథిగా శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు హాజరయ్యారు. ఈ క్రీడా పోటీలలో గెలుపొందిన కట్టవారిగూడెం టీం కి రూ 18 వేలు మనీ ప్రైజ్‌ని , రన్నర్‌గా నిలిచిన మిట్టగూడెం టీం కి రెండో బహుమతిగా రూ 12 వేలను ఆయన అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇన్ని రోజులు ఈ క్రికెట్ టోర్నమెంట్‌ని ఎటువంటి ఇబ్బందులు లేకుండా కాకుండా అద్భుతంగా నిర్వహించిన కట్టం వారి గుంపు యూత్ సభ్యులను అభినందించారు. ఫైనల్లో గెలుపొందిన, రన్నర్‌గా నిలిచిన టీం సభ్యులను అభినందించారు. క్రీడలో గెలుపు ఓటములను స్నేహభావంతో తీసుకోవాలని కాంగ్రెస్ ప్రభుత్వం క్రీడాకారులకు అండగా ఉంటుందని గ్రామస్థాయి నుండి రాష్ట్రస్థాయి వరకు మీ ప్రతిభను చూపించాలని క్రీడాకారులకు తెలియజేశారు. అనంతరం క్రీడాకారులకు నాయకులకు గ్రామస్తులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో అశ్వాపురం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఓరుగంటి బిక్షమయ్య, సిఐ అశోక్ రెడ్డి , కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, యువజన నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రాఘబోయిన గూడెం క్రికెట్ విజేతలకు బహుమతులను అందించిన ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య



**ఇల్లందు టౌన్, సూర్య (మేజర్ న్యూస్).–** మండలంలోని రాగబోయిన గూడెం గ్రామపంచాయతీలో గురువారం జరిగిన మండల స్థాయి క్రికెట్ పోటీలో విజేతలకు ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య బహుమతులు అందించారు. మొదటి బహుమతిని కొత్త గుంపు యూత్ విజేతలు సాధించగా రెండో బహుమతిని తంగేళ్లగడ్డ యూత్ సాధించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోరం కనకయ్య మాట్లాడుతూ క్రీడలు యువకుల మధ్య స్నేహ సంబంధాన్ని పెంపొందిస్తాయని శారీరక దృఢత్వం ఏర్పడుతుందని ఎమ్మెల్యే కోరం అన్నారు. గ్రామంలోని యువతీ యువకులకు పాఠశాలలోని బాలబాలికలకు వివిధ ఆటలలో శిక్షణను ఇచ్చి ఆడించేందుకు గ్రామ పెద్దలు ముందుకు రావాలని ఆయన కోరారు. క్రీడలు మానసిక ఉల్లాసాన్ని ఉత్సవాన్ని అందిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రాంబాబు, ఇల్లందు మాజీ వైస్ ఎంపీపీ మండల రాము, మాజీ ఎంపీటీసీ సురేందర్, ఇల్లందు మాజీ మున్సిపల్ కౌన్సిలర్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు మడుగు సాంబమూర్తి , పట్టణ సీనియర్ కాంగ్రెస్ నాయకులు చిల్లా శ్రీనివాస్, పడిదల నవీన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# స్త్రీ నిధి బకాయిల వసూళ్లకు ప్రత్యేక కార్యక్రమం

## మండలంలో రూ 2.14కోట్లు పెండింగ్ బకాయిలు

## రికవరి మేనేజర్ మహేష్

## రికవరీ శాతాన్ని పెంచాలని సెర్ప్ సిబ్బందికి సూచన



**జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్) –** మండలంలోని స్వయం సహాయక సంఘాల్లోని మహిళలకు స్త్రీనిధి ద్వారా ఇచ్చిన రుణాల బకాయిలను సకాలంలో రాబట్టెందుకు ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర స్త్రీ నిధి రికవరి మేనేజర్ మహేష్ ఒక ప్రకటనలో తెలిపారు.మండల కేంద్రంలోని సెర్ప్ కార్యాలయంలో గురువారం మహేష్ సిబ్బందితో సమావేశమయ్యారు.స్త్రీ నిధిలోని బకాయిలు రాబట్టడంపై సిబ్బందితో చర్చించారు. అనంతరం సెర్ఫ్ సిబ్బందితో కలసి మండలంలోని జూలూరుపాడు న్యూ కాలనీ, పాపకొల్లు, కొమ్ముగూడెం మాచినేనిపేట తండా గ్రామాల్లో పర్యటించిన మహేష్ స్వయం సహాయక సంఘాల ద్వారా స్త్రీ నిధి ద్వారా రుణం పొందిన మహిళలను కలసి బకాయిలను చెల్లించాలని సూచించారు. జూలూరుపాడు మండలంలో స్త్రీ నిధికి సంబంధించిన బకాయి రూ 2.14కోట్ల ను వసూలు చేయాల్సిఉందన్నారు. ఆర్థిక వార్షిక నివేదిక సమయం సమీపిస్తుండటంతో 20 రోజుల్లోగా బకాయిల వసూళ్లు చేసే విధంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. సెర్ఫ్ సిబ్బంది గ్రామాల్లోకి వెళ్లి స్వయం సహాయక సంఘాల్లోని మహిళలను కలసి రుణాల బకాయిలను చెల్లించే విధంగా చూడాలని,రికవరి శాతాన్ని పెంచాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సెర్ప్ మండల ఏపిఎం సత్యనారాయణరాజు, సిసిలు బండ్ల మధు, ధారావత్ నాగేశ్వరావు, రామారావు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా మహాసభను జయప్రదం చేయండి



టేకులపల్లి సూర్య (మేజర్ న్యూస్)– ఈనెల 20న కొత్తగూడెం జిల్లాలోని టేకులపల్లి లో జరిగే ఆటో మోటార్ వర్కర్స్ యూనియన్, టి యు సి ఐ జిల్లా ప్రథమ మహాసభను జయప్రదం చేయాలని ఆటో మోటార్ వర్కర్స్ యూనియన్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాయం వెంకన్నకార్మికులకు పిలుపునిచ్చారు. గురువారం టేకులపల్లి లో కరపత్రం విడుదల చేశారు. అనంతరం ఆయన మాట్లాడారు. ఈనెల 20న టేకులపల్లి సేవాలాల్ గుడిలో జరుగు జిల్లా మహాసభను జయప్రదం చేయాలని ,లారీ డ్రైవర్స్ ఆటో, క్యాబ్, జీప్, మ్యాజిక్ డీసీఎం డ్రైవర్లకు విజ్ఞప్తి చేశారు. ప్రధానంగా సింగరేణిలో లాభాలకు కారకులైన బొగ్గు ట్రాన్స్పోర్ట్ చేస్తున్నప్పటినుండి, పనిచేస్తున్న టిప్పర్ డ్రైవర్లకు, సింగరేణి వార్షిక లాభాలలో ప్రకటించిన కాంట్రాక్టు కార్మికులకు స్పెషల్ ఇన్సెంటివ్ 5వేల రూపాయలు, ఇంతవరకు డ్రైవర్లకు ఇవ్వకపోవడం సరికాదన్నారు. కనీస వేతనాలు, సీఎం పిఎఫ్ తదితర చట్టబద్ధహక్కులు అమలు కోసం పోరాడాలని డ్రైవర్లకు పిలుపునిచ్చారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వంమహాలక్ష్మి పథకం మహిళలకు ఉచిత బస్ ప్రయాణం ప్రారంభించినప్పటి నుండి, ఆటో మ్యాజిక్ జీప్ క్యాబ్ డ్రైవర్లు అడ్డ మీద పడిగాపులు ప్యాసింజర్ కోసం కాయవలసి వస్తుందని, ఆటో ఎక్కే నాధుడే కరువాయాడని ఆవేదన వ్యక్తం చేశారు. డ్రైవర్లకు రూ 12 వేలు ఇస్తాన్నన్న ,రేవంత్ రెడ్డి ప్రభుత్వం మొఖం చాటేసిందన్నారు. డ్రైవర్ల అందరూ పోరాటాలకు సిద్ధం కావాలన్నారు. ఈ కార్యక్రమంలో టియుసిఐ టేకులపల్లి ఏరియా కార్యదర్శి జరుపుల. సుందర్, బ్రాంచ్ కార్యదర్శి గుగులోతు మధర్, తేజావత్ రాహుల్ ,రాజేష్ ,ధారావత్ రాజేష్ , సురేష్, రమేష్, ఎండి ముజాహిద్, ఎండి సలీం, గాంధీ ,అశోక్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## పూసుకుంట, కట్కూరులో జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ పర్యటన






కొండరెడ్ల అవాసాలు పరిశీలన..

దమ్మపేట,సూర్య (మేజర్ న్యూస్)– జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ దమ్మపేట, ములకలపల్లి మండలంలో గురువారం విస్తృతంగా పర్యటించారు. ఈ పర్యటనలో భాగంగా దమ్మపేట మండలం పూసుకుంట, కటుకూరు గ్రామాల కొండరెడ్ల ఆవాసాలను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ కొండ రెడ్ల జీవన విధానం వారి అభివృద్ధి కోసం చేపట్టవలసిన పనులను అక్కడ గిరిజనులతో మాట్లాడి తెలుసుకున్నారు. కొండరెడ్ల అభివృద్ధికి మరియు వారి జీవన స్థితిగతులు మెరుగుపరచడానికి చేపట్టవలసిన కార్యక్రమాలు తదితర అంశాలను కలెక్టర్ పరిశీలించారు. అనంతరం ములకలపల్లి మండలం మంగపేట ప్రాథమిక ఆరోగ్య సంరక్షణ కేంద్రం ను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన పి హెచ్సీలో అందుబాటులో ఉన్న మందులు వివరాలను అక్కడున్న వైద్యులు, సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. పీహెచ్సీలో రోగులతో మాట్లాడి వారికి అందుతున్న వైద్య సదుపాయాలను అడిగి తెలుసుకున్నారు. ఆరోగ్య కేంద్రంలో రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలకు ప్రభుత్వం అన్ని రకాల వైద్య సదుపాయాలు అందించేందుకు వసతులు కల్పిస్తున్నట్లు తెలిపారు. వైద్య సిబ్బంది అందుబాటులో ఉండాలని రోగులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా వైద్యం అందించాలని ఆదేశించారు. పిల్లలకు ఇచ్చే వ్యాధి నిరోధక టీకాలు 100శాతం పూర్తయ్యే విధంగా చూడాలన్నారు. మాతా శిశు సంరక్షణ చర్యల గురించి ప్రజల్లో అవగాహన కల్పించాలని ఆదేశించారు. ములకలపల్లి మండలం రామానుజయపురం లో ఉన్నటువంటి ఇటుకల తయారీ కేంద్రాన్ని, నర్సరీని కలెక్టర్ సందర్శించారు. నర్సరీ లో పెంచుతున్న మొక్కలు వివరాలను అక్కడ సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఈ పర్యటనలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## లాలు తండాలో సంక్రాంతి సంబరాలు

### చిన్నారులకు ఆటల పోటీలు





లక్ష్మీదేవిపల్లి, సూర్య(మేజర్ న్యూస్)– సంక్రాంతి పండుగ సందర్భంగా లాలు తండాలో సంబరాలు అంబరాన్ని అంటాయి. సంక్రాంతి పండుగను పురస్కరించుకొని లక్ష్మీదేవి పల్లి మండలం లాలు తండా గ్రామంలో గురువారం చిన్నారులు, మహిళలకు ఆటల పోటీలు నిర్వహించారు. గెలుపొందిన చిన్నారులకు బహుమతులు అందజేశారు. లక్ష్మీదేవి పల్లి మండలం బిజెపి పార్టీ, శ్రీ గాయత్రి స్కూల్ ఆధ్వర్యంలో కబడ్డీ, కుర్చీలాట నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి బిజెపి మండల అధ్యక్షుడు మాలోత్ గాంధీ నాయక్ మాట్లాడుతూ సంక్రాంతి పండుగ అంటే గ్రామీణ ప్రాంతాల్లో రైతులు జరుపుకునే పండుగ అని, సంక్రాంతి పండుగ ఎంతో ఘనంగా జరుపుకునే మహిళలు చిన్నారులు, ఉల్లాసం కల్పించేందుకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని తెలిపారు. మహిళలు, చిన్నారులు ఎంత చక్కగా కబడ్డీ ఆడటం జరిగిందన్నారు. గ్రామీణ ప్రాంత క్రీడలు కనుమరుగవుతున్నాయని ఇలాంటి ఆటల పోటులగా వలన చిన్నారుల్లో మళ్ళీ క్రీడ పోటీలో నైపుణ్యాన్ని మెరుగుపరుచుకొని గ్రామీణ క్రీడలకు జీవం పోసుకునే అవకాశం ఉంటుందని గాంధీ స్పష్టం చేశారు. అనంతరం చైర్మన్ నాగేశ్వరావు మాట్లాడుతూ ఇటువంటి కార్యక్రమం నిర్వహించడం పట్ల నాకు చాలా సంతోషంగా ఉందని గ్రామీణ ప్రాంతంలో అందరూ కలిసికట్టుగా ఉండాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో గాయత్రి స్కూల్ వైస్ చైర్మన్ . శరత్. బిజెపి నాయకులు. మాలోత్ మహాలక్ష్మి. లక్ష్మణ్. దినేష్. రాము.మాలోత్ నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## ఐటీసీ ఎన్నికలలో టిఎన్ టియుసి గెలుపు ఖాయం

### ఈనెల 20న ఎన్నికల కార్యాలయం ప్రారంభం

### ఐటిసి టిఎన్‌టియుసి అధ్యక్షులు కనక మేడల హరిప్రసాద్



బూర్గంపాడు, సూర్య (మేజర్ న్యూస్)– ఈనెల 31వ తేదీన జరగనున్న ఐటీసీ గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికల్లో ఖచ్చి తంగా టిఎన్టీయూసి విజయం ఖాయమని ఐటీసీ టీ ఎన్ టి యు సి అధ్యక్షులు కనక మేడల హరి ప్రసాద్ అన్నారు. గురువారం సారపాకలో జరిగిన గేటు మీటింగ్ లో ఆయన మాట్లాడారు. ఈనెల 20వ తేదీ సాయంత్రం సారపాకలో టిఎన్టీయూసి ఎన్నికల కార్యాలయాన్ని ప్రారంభిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈనెల 31న జరిగే ఎన్నికల్లో ఐటీసీలో పనిచేస్తున్న ఎంప్లాయి లు, బదిలీ కార్మికులు టిఎన్టియుసి మొగ్గు చూపుతున్నారని ఆయన పేర్కొన్నారు. 13 వేతన ఒప్పందంలో ఆన్ టైం వేతన ఒప్పందం చేయడంతో రావలసిన ప్రతి రూపాయి తొలి రోజునుండి అందించటం జరిగిందని ఆయన అన్నారు. ఒప్పందంలో పెంచిన మెడికల్ ఇన్ పేషెంట్, ఔట్ పేషం ట్, దయాగ్నసిస్ మొత్తాలను తొలి రోజు నుండి అందుకోవడం జరిగిందని, గత ఒప్పందాలవలే కాకుండా రిటైర్ అయిన ఏ ఒక్క కార్మికుడు నష్టపోకుండా పెంచిన రిటైర్మెంట్ బెనిఫిట్ రూ 3లక్షల 20వేలు అందజేయడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. ఇన్ పేషంట్ నందు ఒప్పందంలో సాధించామన్నారు. రెండు సంవత్సరాలకు రూ 28వేలు క్యారీ ఫార్వర్డ్ పాయింట్లు అమలు చేయడం, గతంలో ఏ ఒప్పందంలో సాధ్యం కానీ దంతాలకు మెడి కల్ ను ఇంట్రడ్యూస్ చేసి అమలు చేయడం జరిగిందని ఆయన తెలిపారు. ఇప్పటివరకు 12 వేతన ఒప్పందాలు జరగని ఒప్పందాలు, 13వ వేతన ఒప్పందంలో చేసి చూపెట్టామనిఆయన పేర్కొన్నారు. జరిగిన 12 వేతన ఒప్పందాలలో ఐటీసీ సంస్థ 1400 కోట్ల లాభాల్లో ఉన్నప్పటికీ ఖాళీలుగా ఉన్న ఒక్క పర్మినెంట్ ఉద్యోగాన్ని ఇవ్వలేకపోయిందని, టిఎన్టీయూసీ జరిపిన 13 వ వేతన ఒప్పందంలో నూతన 72 ఉద్యోగాల ను భర్తీ చేసి, మరో 100 మందికి ఉద్యోగ అవకా శాలకు నోటిఫికేషన్ ఇచ్చిన ఘన చరిత్ర టిఎన్టీ యూకే ఉందని ఆయన అన్నారు. గతంలో మెడి కలన్ఫిట్తో ఉన్న కార్మికులను పర్మినెంట్ చే యలేదని, ఈ సమస్యతో ఉన్న ఐదుగురు కార్మికులను 13వ వేతన ఒప్పందంలో పర్మినెంట్చే సింది తామేనని ఆయన పేర్కొన్నారు. పరిశ్రమ లో ఉన్న ప్రతి కార్మికునికి మూడు ఇంక్రిమెంట్లు రాసుకుని అన్ని డిపార్ట్మెంట్లలో కార్మికులకు ఇ ప్పటికే ఈ మూడు ఇంక్రిమెంట్లు అమలు చేయడం,అంతకుముందు ఫిక్స్ అమౌంట్గా ఉండే 30 సంవత్సరాలకు రెండు ఇంక్రిమెంట్లుగా మార్చుతూ దాన్ని అమలు చేయడం జరిగిందని ఆయన తెలిపారు. మోస్ట్ సీనియర్ కార్మికుల గుర్తింపు కొరకు తెచ్చిన 40 సంవత్స రాలకు 5 ఇంక్రిమెంట్లు సాధించి అమలు చేస్తున్నామని ఆయన పేర్కొన్నారు. ఒప్పందంలో రాసిన ప్రతి పాయింట్ల అమలుకు కూడా యాజమాన్యంపై ఒత్తిడి తెస్తూ, గతంలో ఎప్పుడూ లేనివిధంగా స్పోర్ట్స్, క్లబ్ కమిటీల ఆధ్వర్యంలో కాలనీలో ప్రతి ఈవెంట్ను విజయవంతంగా నిర్వహిస్తూ కార్మికుల్లో నూతన ఉత్సాహాన్ని నింపుతూ కార్మికులందరికీ నిత్యం అందుబాటులో ఉంటూ సమర్థవంతంగా పనిచేస్తున్నామని ఆయన తెలిపారు. ఈనెల 31వ తేదీన జరిగే ఐటిసి గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికల్లో ఖచ్చితంగా టీఎన్టీయూసీ ఘనవిజయం సాధిస్తుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో టిఎన్‌టియుసి నాయకులు పాల్గొన్నారు.

## రేషన్ కార్డ్స్, ఇందిరమ్మ ఇండ్ల సర్వేను పరిశీలించిన ఎంపీడీవో



పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్)– ప్రభుత్వ పథకాల వెరిఫికేషన్ లో నిబద్ధతతో ప్రతి ఇంటికి వెళ్లి పూర్తిస్థాయిలో సమాచారం సేకరించి నిర్ణయం తీసుకోవాలని గ్రామపంచాయతీ కార్యదర్శులను ఎంపీడీవో విజయభాస్కర రెడ్డి ఆదేశించారు. గురువారం నాగారం గ్రామపంచాయతీ పరిధిలో జరుగుతున్న రేషన్ కార్డ్స్, ఇందిరమ్మ ఇండ్ల సర్వేను పరిశీలించారు. ప్రస్తుతం లిస్టు ప్రకారం లబ్ధిదారుల వివరాలు పరిశీలించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీ ఓ బొగ్గ నారాయణ, ఏపిఓ పోరండ్ల రంగా, కార్యదర్శి దుర్గా రావు తదితరులు పాల్గొన్నారు.

## రైతు భరోసా సర్వే నిర్వహిస్తున్న రెవెన్యూ, వ్యవసాయ అధికారులు



జూలూరుపాడు,సూర్య(మేజర్ న్యూస్)– మండల రెవిన్యూ, వ్యవసాయ అధికారులు రైతు భరోసా లబ్ధిదారుల ఎంపిక కొరకు క్షేత్రస్థాయిలో సర్వే నిర్వహిస్తున్నారు.గురువారం అధికారులు వివిధ క్లస్టర్ పరిధిలోని వ్యవసాయ సాగు భూములు,వ్యవసాయేతర భూముల వివరాలను భూ భారతి యాప్ లో నమోదు చేసుకున్నారు.రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 26వ తేది నుంచి రైతు భరోసా పథకాన్ని ప్రారంభించేందుకు సమయత్తం అవుతుండడంతో అధికారులు సర్వే ను ముమ్మరం చేసారు.ఈ పథకంలో ప్రభుత్వం ఏడాదికి రెండు విడతల్లో ఎకరాకు రూ 12 వేలు రైతుల ఖాతాల్లో జమ చేయనుంది.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి దీపక్ ఆనంద్, ఏఎస్ఓ ప్రవీణ్, ఆర్ఐ వీరభద్రం, ఏఈఓ లు ఎంపి గౌస్, గోపీకృష్ణ, విఆర్ఓ లు పాల్గొన్నారు.

# మహిళలు రెట్టింపు ఆదాయ సరళిని అన్వేషించాలి

**- కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, - మిషన్ కుట్టి టైలర్ గా మారిన కలెక్టర్**

**-మహిళలు ఆర్థికంగా ఎదగాలి, - ఇందిరా మహిళా శక్తి 5 యూనిట్ లను ప్రారంభించిన కలెక్టర్**





**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్...**

మహిళల స్వశక్తితో ఆర్థికంగా ఎదగాలని మహిళ ఉన్నతికి తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెడుతున్న పథకాలను తెలుసుకొని సద్వినియోగం చేసుకోవాలని ఖమ్మం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. పెనుబల్లి మండలంలో ఖమ్మం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ గురువారం పెనుపల్లి మండలంలో పర్యటించారు. డ్వాక్రా గ్రూపు మహిళలు ఇందిరా మహిళా శక్తి ద్వారా రుణాలు పొంది స్వయం ఉపాధి ఏర్పాటు చేసుకున్న స్వయం ఉపాధి కేంద్రాలను ఆయన ప్రారంభించారు. వీఎం బంజర్, పెనుబల్లి, లంకపల్లి గ్రామాల్లో సాయి డిజిటల్ స్టూడియో అండ్ వీడియో, యమ్ ఎన్ బ్యూటీ పార్లర్, నైస్ సీన్ ఫ్యాషన్ డిజైనర్, టైలరింగ్, ఎంఎన్ ఫ్యాషన్స్, శ్రీ హనుమాన్ టైలర్స్ యూనిట్లను ప్రారంభించి పరిశీలించారు. లబ్ధిదారుల మహిళలతో వ్యాపార అభివృద్ధిని గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... ప్రస్తుత ఆదాయంతో పాటు రెట్టింపు ఆదాయం వచ్చే మార్గాలను అన్వేషించి తద్వారా మహిళలు ఆర్థికంగా సామాజికపరంగా అభివృద్ధి చెందాలని సూచించారు. స్వయం ఉపాధి అభివృద్ధికి ప్రస్తుత మార్కెట్ ఫ్రెండ్ కి అనుగుణంగా ఆలోచన చేసి ఆదాయాన్ని పెంచుకోవాలని అన్నారు. ఇందిరా మహిళా శక్తి యూనిట్ లో గ్రౌండ్ తో పాటు విజయవంతంగా నడిచేందుకు అవసరమైన సహాయ సహకారాలు అందించాల్సిన బాధ్యత అధికారులపై ఉందని అన్నారు. వ్యాపారాలు, ఆదాయ అభివృద్ధి మార్కాలను మహిళలకు అవగాహన కల్పించాలని అధికారులకు తెలిపారు. ఇందులో భాగంగా నైస్ ఇన్ ఫ్యాషన్ డిజైనర్ అండ్ టైలరింగ్ షాపులో కలెక్టర్ ముజ్మల్ ఖాన్ టైలరింగ్ మిషన్ తో కుడుతూ టైలర్ గా మారారు. అనంతరం స్థానికులు తమ సమస్యలను తెలపడంతో సానుకూలంగా స్పందించి పరిష్కరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో రాజేందర్, అదరపు ఆర్టీవో నూరుద్దీన్, తాసిల్దార్ గంట ప్రతాప్, ఎంపీడీవో అన్నపూర్ణ, ఐకెపి ఎపిఎం, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# లాలాపురంలో ఐద్వా ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు



**వైరాసూర్యమేజర్ న్యూస్:ు**

మహిళలు అందివచ్చిన ప్రతి అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని అన్ని రంగాల్లో ముందుండాలని ఐద్వా జిల్లా నాయకులు గుడిమెట్ల రజిత, బొంతు సమత, కంసాని మల్లికాంబ, చింతనిప్పు సులోచన అన్నారు. అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) ఆద్వర్యంలో వైరా మున్సిపాలిటీ పరిధిలోని లాలాపురం గ్రామంలో సంక్రాంతి పండుగ సందర్భంగా ముగ్గులు పోటీలు, ఆటల పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో పురుషులతో సమానంగా తమ ప్రతిభను చాటుతున్నారని అన్నారు. నేటి ఆధునిక సమాజంలో మహిళలు అందివచ్చిన ప్రతి అవకాశాన్ని వినియోగించుకోవాలని, రాజకీయ చైతన్యాన్ని పెంచుకొని మహిళల హక్కుల పరిరక్షణ కోసం ఉద్యమించాలని సూచించారు. అనంతరం విజేతలకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో నామ విజయ, నామ అనురాధ, నామ గీత, పాటి అనూష, సంక్రాంతి జ్యోతి, సంక్రాతి సత్యశ్రీ, శైలజ, జ్యోతి, సరస్వతి, లక్ష్మి, సరోజినీ, లలితాభాయి పాల్గొన్నారు.

# సర్వే ఆధారంగానే కొత్త రేషన్ కార్డుల జారీ

**- కొత్త రేషన్ కార్డుల ప్రక్రియ సర్వేను ప్రారంభించిన తాసిల్దార్ రాంబాబు**



**మధిర, సూర్య మేజర్ న్యూస్:**

కొత్త రేషన్కార్డుల మంజూరుకు సంబంధించిన మార్గదర్శకాలను తెలంగాణ ప్రభుత్వం విడుదల చేసిన విషయం తెలిసిందే. ఈనెల 26 నుంచి రేషన్ కార్డుల మంజూరు చేస్తున్నట్లు ఉత్తర్వులను జారీ చేసింది. రేషన్ కార్డుల అర్హత ప్రమాణాల పరిశీలనకు ఇప్పటికే మంత్రివర్గ ఉపసంఘం ఏర్పాటు చేసింది. ఉపసంఘం నిర్ణయాల ప్రకారమే రేషన్ కార్డుల జారీ జరుగుతుంది. ఇటీవల జరిగిన కుల గణన సర్వే ఆధారంగానే రేషన్ కార్డులు లేని కుటుంబాల జాబితా సిద్ధం చేశారు. దీనిలో భాగంగా మండల పరిధిలోని సిరిపురం గ్రామంలో గురువారం మండల తాసిల్దార్ రాళ్లబండి రాంబాబు రేషన్ కార్డుల ప్రక్రియ సర్వేను ప్రారంభించారు. ప్రతి ఇంటిని సర్వే చేస్తూ కులగణ ఆధారంగా ఆ కుటుంబాలకు రేషన్ కార్డు ఉందా లేదా ఉంటే దానిలో సభ్యులను చేర్చారా లేదా అనే అంశాలపై సర్వేలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వెంకటేశ్వర్లు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# డాక్టర్ కాపా లోహిత "పుట్టినరోజు"వేడుకలు

**-నర్సింగ్ విద్యార్థినికి ఆర్థిక సాయం**




**వైరాసూర్యమేజర్ న్యూస్:ు-**

వైరా గ్రేట్ విజన్ క్లబ్ వైరా లయన్స్ క్లబ్ సంయుక్త ఆధ్వర్యంలో క్లబ్బుల అధ్యక్షులు తోటకూర శ్రీకాంత్ చింతలపూడి వెంకటేశ్వరరావు అధ్యక్షతన వైరా సాయిబాబా మందిరంలో గురువారం ఫాస్ట్ జిల్లా గవర్నర్ డాక్టర్ కాపా మురళీకృష్ణ చంద్రకళ దంపతుల ఏకైక కుమార్తె డాక్టర్ కాపా లోహిత జన్మదిన వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా నర్సింగ్ చదువుతున్న అష్టగుర్తికి చెందిన విద్యార్థిని కొమ్మోజి శ్రావణి కి ఆర్థిక సాయం అందించారు తదుపరి అనారోగ్యంతో బాధపడుతున్న మంతెన రాణికి వైద్య ఖర్చుల నిమిత్తం ఆర్థిక సహాయాన్ని డాక్టర్ కాప మురళీకృష్ణ చేతుల మీదుగా అందించారు ఈ సందర్భంగా మురళీకృష్ణ మాట్లాడుతూ వైరా లోని రెండు క్లబ్బులు కూడా సేవ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటున్నాయని అనేకమంది విద్యార్థిని విద్యార్థులకు పై చదువుల నిమిత్తం ఆర్థిక సాయం అందించారని ఆయన తెలిపారు ప్రతి ఒక్కరు సేవా గుణాన్ని అలవర్చుకోవాలని పేదలను నిరుపేదలను ఆదుకోవాలని సూచించారు అనంతరం క్లబ్బు సభ్యుల మధ్య కేకులు కట్ చేసి డాక్టర్ లోహితకు సభ్యులు అందరూ శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో జిఎస్టి కోఆర్డినేటర్ వుంద్రు శ్యాం బాబు జోన్ చైర్మన్ పెనుగొండ ఉపేందర్ రావు క్లబ్ సెక్రటరీ అబ్బూరి రమేష్ కోశాధికారి మరికంటి రాంగోపాల్ గ్రేట్ విజన్ క్లబ్ కోశాధికారి ఉయ్యూరి రామకృష్ణ కిషన్ రాయి చెరుకూరి శ్రీనివాసరావు మీల్స్ వీల్స్ కోఆర్డినేటర్ చింతోజు నాగేశ్వరరావు పిచ్చి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# లంక సాగర్ పిహెచ్సిని జిల్లాలోనే ప్రథమ స్థానంలో నిలపాలి

**- పిహెచ్సి ని సందర్శించిన జిల్లా అధికారి డాక్టర్ కళావతి**



**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్...**

లంకా సాగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఖమ్మం జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ కళావతి తనిఖీ చేపట్టారు. సెంట్రల్ డ్రగ్ స్టోర్, వాక్సిన్ స్టోరేజ్ రూమ్, ఇన్ పేషెంట్ వార్డు,ల్యాబ్ లను పరిశీలించారు. అలాగే అన్ని ఆరోగ్య కార్యక్రమాలకు సంబంధించిన రికార్డ్స్ రిజిస్టర్స్ వెరిఫై చేసి స్టాఫ్ పనితీరుపై సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం నుంచి వచ్చే అన్ని ఆరోగ్య సేవలు మరియు కార్యక్రమాలు రోగులకు అందేలా చూడాలని అన్నారు. లంక సాగర్ పిహెచ్సి అన్ని రకాల కార్యక్రమాల్లో జిల్లాలో ముందు ఉంచాలని లంకసాగర్ వైద్యాధికారి డాక్టర్ కిరణ్ కుమార్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ కిరణ్ కుమార్, డిపిఓ దుర్గా హెచ్ ఇ సాంబశివ రెడ్డి , సి హెచ్ ఓ పూలమ్మ, పి హెచ్ ఎన్ సుగుణ, పిహెచ్సి స్టాప్ సూపర్వైజర్స్ తదితరులు పాల్గొన్నారు.

# దాతృత్వం చాటుకున్న కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు పోట్రు చక్రి

**- అయ్యప్ప ఆలయానికి 1లక్షా 50 వేల 116 రూపాయలు వితరణ**



**కల్లూరు సూర్య న్యూస్ జనవరి 16 :**

అయ్యప్ప దేవాలయ నిర్మాణం కోసం ఆర్థిక సహాయాన్ని అందించామని ఆలయ నిర్మాణ కర్త, పూజారి సత్తెనపల్లి యాదగిరి నాగ బ్రహ్మచారి మండలంలోని యర్రబోయినపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పోట్రు అర్జున్ రావు తనయుడు పోట్రు చక్రి ని అయ్యప్ప ఆలయ నిర్మాణం కోసం సహాయాన్ని కోరగా వేణు వెంటనే స్పందించిన చక్రి ఆలయ నిర్మాణానికి 1 లక్షా 50 వేల నూట పదహార్లు తన వంతుగా వితరణ చేసి దాతృత్వం చాటుకున్నారు. తల్లాడ మండలం మిట్టపల్లి పంచాయతీ నందు నూతనకల్ గ్రామములో నూతనంగా అయ్యప్ప స్వామి ఆలయ నిర్మాణానికి తమ వంతు సాయంగా 1, లక్షా 50 వేల 116 రూపాయలను వారు అందించినందుకు గ్రామస్తులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

# "కొత్త అల్లుళ్లకు" వివిధ రకాల పిండి వంటలతో విందు



**వైరాసూర్యమేజర్ న్యూస్:ు-**

తడికమళ్ళ దుర్గారావు జ్యోతి దంపతులు తమ కొత్త అల్లుడికి 365 రకాల వంటలతో విందు భోజనం ఏర్పాటు చేశారు గత ఏడాది ఆగస్టులో మీరు కుమార్తె అమృత భవ్యశ్రీ కి వైరాకు చెందిన భరత్ సాయి కి ఇచ్చి వివాహం చేశారు తొలి సంక్రాంతి కావడంతో అల్లుడి నీ పండుగకు ఆహ్వానించి 365 రకాలు వివిధ రకాల పిండి వంటలు వడ్డించి విందు భోజనం పెట్టి ఆనందింప చేశారు తమ అల్లుడికి వివిధ రకాల పిండివంటలతో మర్యాదలు చేయడం ఆనందాన్ని ఇచ్చిందని దంపతులు తెలిపారు అదే విధంగా నంబూరు రామారావు శ్రీదేవి దంపతుల అల్లుడు మట్టా శ్రీ హర్ష కుమార్తె రాగ సృజనకు వైరాలో 108 రకాల పిండి వంటకాలతో సంక్రాంతి విందు భోజనం ఏర్పాటు చేసి వారిని సంతోష పరిచారు సందర్భంగా నంబూరు రామారావు శ్రీదేవి దంపతులు మాట్లాడుతూ సంక్రాంతి పండుగకు అల్లుడు కూతుర్ని ఆనందపరిచేందుకు వివిధ రకాల వంటలు తయారు చేయడం జరిగిందని తెలిపారు అందరికీ ముక్కనుమ శుభాకాంక్షలు తెలియజేశారు

# యూరియా కోరత లేకుండా ఫ్రీ మార్కెట్ చేయాలి

**-తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు**

**వైరాసూర్యమేజర్ న్యూస్ః-**



తెలంగాణ రాష్ట్రం లో యూరియా కోరత లేకుండా ఫ్రీ మార్కెట్ చేయాలి అని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు డిమాండ్ చేశారు. గురువారం వైరా మండలం పూసల పాడు లో రైతు సమస్యలు పై ఇంటింటికీ సర్వే నిర్వహించారు.ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు మాట్లాడుతూ, రబీ సీజన్లో పంటలు సాగు కు అవసరమైన ఎరువులు రైతులకు అందుబాటులో ఉంచాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు,గత కొంత కాలంగా యూరియా ప్రభుత్వ సంస్థలు ద్వారా సరఫరా చేయడం, గ్రామీణ ప్రాంతాల్లో చిన్న చిన్న ఫెర్టిలేజర్ షాపు లకు యూరియా సరఫరా అవసరమైన మేరకు లేకపోవడంతో , ప్రభుత్వ స్టాక్ పాయింట్ లో సరైన పర్యవేక్షణ లేకపోవడం వల్ల యూరియా బస్తాల్లో నే గడ్డలు కట్టి పోయింది అన్నారు,సొసైటిలు ద్వారా రైతులకు గడ్డలు కట్టిన యూరియా సరఫరా చేస్తున్నారు అని అన్నారు, ప్రైవేట్ ఫెర్టిలేజర్ షాపు లో ఇతర ఎరువులు లేక పురుగు మందులు యూరియా కోసం అదనంగా కొనుగోలు చేయాల్సిన ఒత్తిడి వచ్చింది అని యూరియా ఫ్రీ మార్కెట్ చేయడం వల్ల రైతులకు అందుబాటులో ఉంటుంది అని అన్నారు, రైతులు సమస్యలు పరిష్కారం కోసం ఐక్యత అవసరం అని, రైతులు అందురు సంఘం లో సభ్యులు గా చేరాలని కోరారు ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు బాణాల శ్రీనివాసరావు, సిఐటియు జిల్లా నాయకులు తోట నాగేశ్వరరావు, రైతు సంఘం మండల నాయకులు,ద్రోణాదుల నాగేశ్వరరావు, పూసల పాడు సొసైటి మాజీ వైస్ చైర్మన్ గాలి అరుణ కుమారి, రైతు సంఘం నాయకులు, వడ్లమూడి మధు,గాలి శివ, ప్రేమ సాగర్, రాధా పాల్గొన్నారు.

# ఇందిరా డెయిరీ నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలి

**- డి ఆర్ డి ఓ పీడీ సన్యాసయ్య**





**బోనకల్, సూర్య (మేజర్ న్యూస్):**

ఇందిరా డెయిరీ నిర్మాణ పనులను పూర్తి చేయాలని డి ఆర్ డి ఓ పీడీ రాయపల్లి సన్యాసయ్య ఐకెపి, ఈజీఎస్ సిబ్బందిని ఆదేశించారు. మండల కేంద్రంలోని ఐకెపి కార్యాలయంలో ఐకెపి సిబ్బంది, ఈజీఎస్ సిబ్బంది, గ్రామదీపికల సంయుక్త సమీక్ష సమావేశం గురువారం జరిగింది. ఈ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరా డెయిరీ ని సవాలుగా తీసుకొని నిర్మాణ పనులు పూర్తి చేయాలన్నారు. ఇందిరా డెయిరీలో వాటాలు, సభ్యత్వం నమోదు తదితర విషయాలపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. మహిళా శక్తి, పశువుల షెడ్లు, బ్యాంకు లింకేజీలు, స్త్రీ నిధి తదితర అంశాలపై ఆయన దిశ నిర్దేశం చేశారు. ఐకెపి సిబ్బంది డ్వాక్రా గ్రూపుల బలోపేతంపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఇందిరా డెయిరీ లో సభ్యత్వ నమోదు, వాటా ధనం పై గ్రామీణ ప్రాంతాలలో పూర్తిస్థాయిలో మహిళలకు అవగాహన కల్పించాలన్నారు. దీనిని సమర్థవంతంగా నిర్వహించవలసిన బాధ్యత ఐకెపి సిబ్బందిపైనే ఉందన్నారు.

డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ఈ ప్రాజెక్టుపై ప్రత్యేక దృష్టి సారించారన్నారు. ఐకెపి సిబ్బంది ఎట్టి పరిస్థితులలోనూ నిర్లక్ష్యంగా వ్యవహరించవద్దని హెచ్చరించారు. ఈజీఎస్ సిబ్బంది కూడా పూర్తిస్థాయిలో ఐకెపి సిబ్బందికి సహకరిం చాలని సూచించారు. ఈ సమావేశంలో ఐకెపి ఎపిఎం కట్ట సురేంద్రబ ాబు ఈజీఎస్ ఏపీవో బసవోజు కృష్ణకుమారి, ఈసీ బండి సత్యనారాయణ ఐకెపి సీసీలు, ఈజీఎస్ టెక్నికల్ అసిస్టెంట్లు, గ్రామదీపికలు, డ్వాక్రా మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మౌలా మస్తాన్ తాలిమ్ దర్గా ఉర్సు ప్రారంభం







**ఖమ్మం (సూర్య బ్యూరో):**

ఖమ్మం నగరం నడిబొడ్డున గల వైరా రోడ్డులో ఉన్న మౌలా మస్తాన్ తాలిమ్ దర్గా ఉరుసు బుధవారం రాత్రి ఘనంగా ప్రారంభమైంది. ముతవల్లి , ముజావర్ షేక్. అక్బర్ ఇంటి నుండి సందల్ రావటంతో మౌలా మస్తాన్ తాలీం దర్గా ఉర్సు మహోత్సవాన్ని ప్రారంభిం చారు. గతంలో వలె పెద్ద ఎత్తున ఉర్సు మహోత్సవం లో భక్తులు తరలి వచ్చారు. తమ మన్న తులు నెర వేరాలని దువాలు చేశారు. కొబ్బరి కాయలు కొట్టి, అగర్ బత్తిలు , సాంబ్రాణి ధూపం తో వేలాది మంది భక్తులు దర్గా సన్నిధిలో తమ వారి కోసం , తమ కోసం ప్రత్యేక దువా చేశారు. సందల్ తీసుకుని వచ్చే కార్యక్రమంలో ముత వల్లి , ముజావర్ షేక్. అక్బర్ తోపాటు ఆయన కుటుంబ సభ్యులు పాల్గొనగా భక్తులు ఎదురెల్లి , ఘనంగా స్వాగతం పలికారు. మేళ్ల తాళాలతో సందల్ ఊరే గింపు ఖమ్మం పుర వీధుల నుండి కొన సాగింది. రేపు ఖందిల్ ను తీసుకో రానున్నారు. ఈ కార్యక్రమంలో ముతవల్లి షేక్. అక్బర్ కుటుంబ సభ్యులతో పాటు పాండురం గాపురం మజీదు కమిటీ మాజీ చైర్మన్ మొహమ్మద్ తదితరులు పాల్గొన్నారు. గత సంవత్సరం వలె ఈ సంవత్సరం కూడా మౌలా మస్తాన్ తాలిం దర్గా ఉర్సు మహోత్సవంలో వేలాది మంది భక్తులు పాల్గొనడం ఒక విశేషం కా గా వందలాదిమంది భక్తులు దర్గా ఆవరణలో రాత్రంతా జాగారం చేస్తూ ప్రత్యేక దువా లో పాల్గొన్నారు.

# రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు కు కృతజ్ఞతలు

**తెలిపిన ఖమ్మం మార్కెట్ నూతన పాలక మండలి**



**ఖమ్మం (సూర్య బ్యూరో):**

గురువారం ఉదయం తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు ఖమ్మం మార్కెట్ ను సందర్శించి రాత్రి జరిగిన షార్ట్ సర్క్యూట్ ప్రమాదానికి సంబంధించిన వివరాలు అడిగి తెలుసుకున్నారు... ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఖమ్మం మార్కెట్ యార్డుకి ఒక ఫైర్ ఇంజన్ అవసరం ఉందని ఉదయం ఆదేశాలు జారీ చేయడం జరిగింది,మంత్రి ఆదేశానుసారం గురువారం ఉదయం 10 గంటలకు అగ్నిమాపక శాఖా వారిని ఆదేశించగా రాత్రి 8 గంటలకు ఫైర్ ఇంజన్ ఖమ్మం మార్కెట్కు రావడము జరిగింది .ఈ సందర్భంగా ఖమ్మం మార్కెట్ నూతన పాలకమండలి చైర్మన్ యరగర్ల హనుమంతరావు ,వైస్ చైర్మన్ తల్లాడ రమేష్ మరియు డైరెక్టర్లు మంత్రి కి కృతజ్ఞతలు తెలిపారు...

# విశ్వబ్రాహ్మణ సంఘం నూతన క్యాలెండర్ ఆవిష్కరణ



**బోనకల్, సూర్య (మేజర్ న్యూస్ ):**

బోనకల్ మండల కేంద్రంలో మండల విశ్వబ్రాహ్మణ సంఘం నూతన క్యాలెండర్ 2025 ను విశ్వబ్రాహ్మణ సంఘం జిల్లా అధ్యక్షులు అద్దంకి నాగేశ్వరరావు ఆ సంఘ నాయకులతో కలిసి గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విశ్వబ్రాహ్మణుల ఐక్యత కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, విశ్వకర్మ అంటేనే సృష్టికి మూలం అని మన జాతి గర్వించే విధంగా ముందుకు సాగాలని, సంఘం బలోపేతానికి కృషి చేయాలని, సంఘ నాయకత్వ బాధ్యులు ప్రభుత్వం ప్రవేశపెట్టే సంక్షేమ కార్యక్రమాలను అర్హులైన సంఘ సభ్యులందరికీ అందే విధంగా తోడ్పాటు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పెంతోజు సోమేశ్వర చారి, జిల్లా కోశాధికారి వెంగళం వెంకటేశ్వర్ల చారి, జిల్లా మహిళా అధ్యక్షురాలు గోవిందమ్మ, బోనకల్ మండల అధ్యక్షులు వజ్రాల సత్యనారాయణ, మండల ప్రధాన కార్యదర్శి బూర్గుల అప్ప చారి, కోశాధికారి చి టోజిశ్రీనివాస చారి, రావుట్ల రామాచారి పిన్నం నరేష్, రామడుగు నరేష్, తాటికొండ కృష్ణమాచారి, రామకోటయ్య చారి, సాతెల్లి బ్రహ్మం, లింగాచారి, నందిగామ పర్వతా చారి, సాతెల్లి నరసింహాచారి, చిట్యాల రాజయ్య, వాసు, కోటేశ్వరరావు, సాతెల్లి పిచ్చయ్య, మోడేపల్లి వీరబ్రహ్మం, మోడేపల్లి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల సంఖ్యను పెంచేందుకు చర్యలు



**వైరా రూరల్( సూర్య న్యూస్):-**

ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను గణనీయంగా పెంచేందుకు విద్యాశాఖ చర్యలు చేపట్టింది. ఉపా ధ్యాయులుండి విద్యార్థుల సంఖ్య తగ్గిన పాఠశాలలపై ఆరా తీస్తున్నారు.అందులో భాగంగా మండల పరిధిలోని నారపనేనిపల్లి గ్రామ ప్రభుత్వ పాఠశాలపై ఇటీవల వివిధ ప్రసార మాధ్యమాల్లో ప్రచురితమైన,ప్రసారమైన పాఠశాల విషయమై జిల్లా కలెక్టర్ ముజిమ్మిల్ ఖాన్ అదనపు కలెక్టర్ ఏసిఎల్బి సూచనల ప్రకారం గురువారం జిల్లా విద్యాశాఖ అధికారి సోమశేఖర శర్మ నారపునేనిపల్లి గ్రామాన్ని సందర్శించి పాఠశాల వయసు కలిగిన విద్యార్థులను వారి తల్లిదండ్రులను కలిసి గ్రామంలో పాఠశాలలో ఆంగ్ల మాధ్యమంలో విద్యాబోధన నిర్వహించుకోవడం జరుగుతుందని మన పాఠశాలకు రావటం వల్ల ప్రభుత్వం కల్పించేటువంటి సౌకర్యాలని ఉచితంగా పొందడంతో పాటు నైపుణ్యం కలిగిన ఉపాధ్యాయుల చేత విద్యా బోధన జరుగుతున్నదని వివరించి తల్లిదండ్రులందరూ కూడా తమ పిల్లల్ని మన ప్రభుత్వ పాఠశాలలో చేర్పించి ఇంకా పాఠశాల అభివృద్ధికి విద్యార్థుల అభివృద్ధికి తోడ్పడవలసిందిగా వివరించటం జరిగింది. దీంతో గ్రామంలోని తల్లిదండ్రులు తమ పిల్లల్ని ప్రైవేటు పాఠశాలకు పంపించి ఆర్థికంగా నష్టపోయే బదులు గ్రామంలో ఉన్నటువంటి ప్రభుత్వ పాఠశాలకు పంపేందుకు సుముఖత వ్యక్తం చేసినారు జిల్లా విద్యాశాఖ అధికారి సోమశేఖర శర్మ,స్థానిక మండల విద్యాశాఖ అధికారి కొత్తపల్లి వెంకటేశ్వర్లు సిఆర్పిలు పాల్గొనడం జరిగింది.

# సేవా దృక్పథంతో పని చేయాలి....

జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, -ప్రజలకు వేగవంతంగా సేవలు అందించాలి

-విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు, -వేంసూరు మండలంలో తనిఖీలు నిర్వహించిన జిల్లా కలెక్టర్





**ఖమ్మం (సూర్య బ్యూరో):**

ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే ప్రజల పట్ల సేవా దృక్పథంతో పని చేసి, ప్రభుత్వ వైద్య సేవల పట్ల విశ్వాసం కల్పించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. గురువారం వేంసూర్ లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని, మండల తహసిల్దార్ కార్యాలయాన్ని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రిలో డ్రగ్స్ (మందుల)నిల్వల సద్వినియోగం, గర్భిణీ మహిళలకు అందుతున్న సేవలు, ఆసుపత్రి నిర్వహణ మొదలగు వివిధ అంశాలను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, ఆసుపత్రికి వచ్చే రోగులతో సిబ్బంది ప్రవర్తన, రెస్పాన్స్ అయ్యే విధానం మరింత మెరుగ్గా ఉండాలని, మనం ప్రజలకు సేవ చేయడం కోసం ఉన్నామనే ఆలోచనా విధానంతో పని చేయాలని, పేషెంట్లతో మర్యాదగా ప్రవర్తించడం, సేవా దృక్పథంతో పని చేయడం వైద్య శాఖలో చాలా అవసరమని అన్నారు. ఆసుపత్రి సిబ్బంది అనుమతి లేకుండా విధులకు గైర్హాజరు కావడానికి వీలు లేదని, ఆసుపత్రి సిబ్బంది సకాలంలో హాజరు కావాలని అన్నారు. ఆసుపత్రిలో జరుగుతున్న ప్రసవాల గురించి, ఎన్ని సాధారణ, సిజేరియన్ ఆపరేషన్లను చేసింది అడిగి తెలుసుకున్నారు. సాధారణ ప్రసవాలు ప్రోత్సహించాలని, ఈ దిశగా మొదటి నుండే గర్భిణిలకు అవగాహన కల్పించాలని అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాల సంఖ్య పెంచాలని, ప్రసవం దగ్గరికి వచ్చిన గర్భిణీ మహిళను ఎప్పటికప్పుడు ఫాలో అప్ చేయాలని అన్నారు. మందుల వివరాలు ఎప్పటి కప్పుడు అప్డేట్ చేసుకొని, ప్రభుత్వ ఆసుపత్రులలో ఎక్కడా మందుల కొరత ఉండటానికి వీల్లేదని అన్నారు. ల్యాబరేటరీ పరిశీలించి, ఎన్ని రకాల పరీక్షలు చేపడుతున్నది అడిగి తెలుసుకున్నారు. ల్యాబరేటరీ లో పరీక్షలకు కావాల్సిన పరికరాలు, మందుల లభ్యత గురించి అడిగి తెలుసుకున్నారు. టేలీమానస్ నిర్వహణ గురించి, ఆసుపత్రిలో సౌకర్యాలు, సమస్యల గురించి కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. అంతకుముందు జిల్లా కలెక్టర్ మండల తహసిల్దార్ కార్యాలయాన్ని సందర్శించారు. తహసిల్దార్ కార్యాలయంలో సిబ్బంది పని తీరుపై అనేక ఫిర్యాదులు అందుతున్నాయని, పద్ధతి మార్చుకోకపోతే సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకోవాల్సి ఉంటుందని కలెక్టర్ హెచ్చరించారు. విధుల పట్ల నిర్లక్ష్యం వహించడం పట్ల సహించమని కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రజలకు సేవలు నిర్ణీత కాలంలోగా అందజేయాలని, ఇబ్బందులు పడకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఫిర్యాదులు వస్తే సహించేది లేదని, కఠిన చర్యలు ఉంటాయని కలెక్టర్ అన్నారు. కలెక్టర్ పర్యటన సందర్భంగా వేంసూరు మండల తహసీల్దార్ ఎం.ఏ. రాజు, వైద్యాధికారులు డా. కె. ఇందు ప్రియాంక, డా. కె. శ్రీవిద్య, డా. ఎస్కె. హసీనా, సంబంధిత అధికారులు, సిబ్బంది తదితరులు ఉన్నారు.

# ఇవిఎం గోడౌన్ వద్ద పటిష్ఠ నిఘా ఉండాలి..

-జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

-నెలవారీ ఇవిఎం గోడౌన్ తనిఖీ చేపట్టిన జిల్లా కలెక్టర్




**ఖమ్మం (సూర్య బ్యూరో):**

ఇవిఎం గోడౌన్ వద్ద పటిష్ఠ నిఘాతో భద్రతా చర్యలు తీసుకో వాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. గురువారం కలెక్టర్, కలెక్టరేట్ ఆవరణలోని ఇవిఎం గోడౌన్ నెలవారీ తనిఖీ చేశారు. ఇవిఎం గోడౌన్ సీళ్లను కలెక్టర్ పరిశీలించారు. అగ్నిమాపక పరికరాలు, సిసి కెమెరాలను పరిశీలించి, పనిచేస్తున్నవి, లేనిది అడిగి తెలుసుకున్నారు. భద్రతా సిబ్బంది షిఫ్టు ల వారి విధుల గురించి అడిగి తెలుసుకున్నారు. భద్రతా లోపాలు లేకుండా చూడాలన్నారు. కలెక్టర్ తనిఖీ సందర్భంగా కలెక్టరేట్ ఎన్నికల సూపరింటెండెంట్ సిహెచ్. స్వామి, ఎన్నికల డిటి అన్సారీ, అధికారులు తదితరులు ఉన్నారు.

# సిపిఐ ఎం రాష్ట్ర బహిరంగ సభను విజయవంతం చేయండి

**కూసుమంచి సూర్యా మేజర్ న్యూస్...**



ఈనెల 25-26 తేదీలలో సంగారెడ్డిలో జరుగు సిపి ఎం రాష్ట్ర మహాసభల సందర్భంగా కూసుమంచి మండల కేంద్రంలోని పద్మా రెడ్డి భవన్ సిపిఎం ఆఫీస్ లో రాష్ట్ర మహాసభలు పోస్టర్ని ఆవిష్కరించి సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎర్ర శ్రీనివాసరావు మాట్లాడుతూ సిపిఎం మహాసభలు సంగారెడ్డి లో జరుగుతున్న సందర్భంగా రానున్న కాలంలో తెలంగాణ రాష్ట్రంలో రైతులు కూలీలు సమస్త ప్రజానీకం ఎదుర్కొంటున్న అనేక సమస్యల్ని ప్రభుత్వం దృష్టికి తీసుకుపోతూ పరిష్కారం దిశగా పోరాటాలు చేస్తూ పోరాడుతున్న సిపిఎం పార్టీని ఆదరించాలని కోరుతూ పార్టీ కార్యకర్తలు ప్రజల వద్దకు వస్తున్న సందర్భంలో ఆర్థికంగా హార్దికంగా సహాయ సహకారాలు అందించాలని బహిరంగ సభను విజయవంతం చేయాలని కోరడం జరిగింది ఈ సందర్భంగా జరిగిన పోస్టుల ఆవిష్కరణ కార్యక్రమంలో జిల్లా నాయకులు మల్లెల షన్మత రావు మండల కార్యదర్శి తోటకూర రాజశేఖర్, మండల కార్యదర్శి వర్గ సభ్యులు తాళ్లూరు వెంకటేశ్వరరావు, మూడు గన్యా నాయక్, శీలం గురుమూర్తి, కెవిపిఎస్ జిల్లా నాయకులు బాపట్ల సత్యనారాయణ, కందుల బాబు, మునగాల నవీన్, తదితరులు పాల్గొన్నారు

# జీళ్ళచెరువులో రేషన్ కార్డుల రీ సర్వే ప్రారంభం..

-సర్వేను ప్రారంభించిన కూసుమంచి తహసిల్దార్ కరుణశ్రీ

**కూసుమంచి సూర్య మేజర్ న్యూస్ ...**



మండలంలోని జీళ్ళచెరువు గ్రామంలో కొత్త రేషన్ కార్డులకు రీసర్వేను మండల తహసీల్దార్ కరుణ శ్రీ గురువారం ప్రారంభించారు. తెలంగాణ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన నాలుగు ప్రభుత్వ పథకాలు ఈ నెల 26 నుంచి అమలు చేస్తుండగా, వాటికీ లబ్ధిదారుల ఎంపిక కోసం ఈనెల 16 నుంచి రీ సర్వే చేయాలని ప్రభుత్వ చీఫ్ సెక్రటరీ శాంతకుమారి అధికారులకు ఆదేశించారు. అందులో భాగంగానే కూసుమంచి మండలం జీళ్ళచెరువు గ్రామంలో రేషన్ కార్డుల లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియను కూసుమంచి తహసిల్దార్ కరుణశ్రీ ప్రారంభించారు. గ్రామంలోని లబ్ధిదారుల ఇంటింటికి వెళ్ళి వివరాలను అడిగి తెలుసుకున్నారు. వారి వివరాలను నమోదు చేశారు. ఈ సందర్భంగా తహసిల్దార్ కరుణశ్రీ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం సూచనతో జిల్లా కలెక్టర్ ముజ్మిలిఖాన్ ఆదేశాలు మేరకు కూసుమంచి మండలంలోని అన్ని గ్రామాల్లో రేషన్ కార్డులకు లబ్ధిదారులను ఎంపిక చేసే ప్రక్రియను ప్రారంభించడం జరిగిందన్నారు. ప్రభుత్వం నుంచి లబ్ధిదారుల లిస్ట్ ను ప్రతి గ్రామానికి ఇప్పటికే పంపించడం జరిగిందని, ఆ లిస్ట్ ను రీ సర్వే చేయాలని అన్ని గ్రామాల్లో పంచాయతీ కార్యదర్శులకు చెప్పడం జరిగిందన్నారు. ఇందిరమ్మ కమిటీ సభ్యులతో కలిసి సర్వే చేస్తున్నామని తెలిపారు. రీసర్వే ప్రక్రియ చాలా పారదర్శకంగా జరుగుతుందని అన్నారు. పంచాయతీ కార్యదర్శులు కూడా చాలా జాగ్రత్తగా సర్వే చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రాజేష్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు పెండ్ర అంజయ్య, ఇంటూరి పుల్లయ్య, కొండా శ్రీనివాస్ రావు, నేలకొండపల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్ మొక్క ఉపేందర్, బెజవాడ శ్రీకాంత్, సిబ్బంది రమేష్, గోపి తదితరులు పాల్గొన్నారు

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**



కిష్టరం జెడ్ పి హెచ్ ఎస్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థులు (1999-2000) బ్యాచ్ 25 సంవత్సరాల తరవాత అదే స్కూల్ ఆవరణలో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించి కలవడం జరిగింది... ఈ సమ్మేళనానికి ఆ క్లాస్ విద్యార్థులందరూ హాజరైసుదీర్ఘకాలం తర్వాత కలుసుకోనీ ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకొని, యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఆనాటి జ్ఞాపకాలను గుర్తుచేసుకున్నారు. ఈ కార్యక్రమం లో అప్పటి అధ్యాపాకులను సన్మానించుకొని అప్పటి జ్ఞాపకాలు ను నెమరువెసుకొని స్కూల్ శాశ్వత నిధికి, ఇప్పటి స్కూల్ పిల్లల కొరకు కొంత ఫండ్ కలెక్ట్ చేసి స్కూల్ నిర్వాహకులకు అందజేయాలని నిర్ణయం తీసుకున్నారు..... దీనిని పూర్వ అధ్యాపాకులు సలీం సార్, ఆనంతా చార్యులు , శ్రీనివాస్ మేచ్చుకున్నారు. ఇలా ఎన్నో సంవత్సరాల తర్వాత కలుసుకోవడం చాలా సంతోషంగా ఉందని 1999-2000 బ్యాచ్ విద్యార్థులందరూ సంతోషాన్ని వ్యక్తపరిచారు.

# పారదర్శకంగా లబ్ధిదారుల ఎంపిక!

## మండల ప్రత్యేక అధికారి ఎం వి మధుసూదన్.



**కామేపల్లి సూర్య మేజర్ న్యూస్**

అర్హులైన లబ్ధిదారుల ఎంపిక అత్యంత పారదర్శకంగా జరపాలని కామేపల్లి మండల స్పెషల్ ఆఫీసర్ ఎం వి మధుసూదన్ అన్నారు. రేషన్ కార్డులు. ఇందిరమ్మ ఇండ్లు. సర్వే జరుగుతున్న తీరుతెన్ను లను తెలుసుకోవడానికి కొమ్మి నేపల్లి గ్రామపంచాయతీని ఆయన సందర్శించారు. అధికారులకు పలు సలహాలు సూచనలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జి రవీందర్. మండల పంచాయతీ అధికారి పి ప్రభాకర్ రెడ్డి. పంచాయతీ కార్యదర్శి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# అగ్ని ప్రమాదాలు పునరావృతం కాకుండా కట్టుదిట్టమైన చర్యలు....

-రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖామాత్యులు తుమ్మల నాగేశ్వర రావు

-100 కోట్లతో ఖమ్మం మార్కెట్ ఆధునీకరణ ప్రణాళికలు

-మద్దులపల్లి మార్కెట్ నిర్మాణంతో ఖమ్మం మార్కెట్ పై ఒత్తిడి తగ్గుదల

-ప్రపంచంలోనే మేటి మార్కెట్ హైదరాబాదులో నిర్మాణానికి ప్రణాళిక

-బుధవారం రాత్రి జరిగిన అగ్ని ప్రమాద ఘటన స్థలాన్ని జిల్లా కలెక్టర్, సీపీ లతో కలిసి సందర్శించిన మంత్రి తుమ్మల









**ఖమ్మం (సూర్య బ్యూరో):**
మార్కెట్ లో అగ్ని ప్రమాదాలు పునరావృతం కాకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖామాత్యులు తుమ్మల నాగేశ్వర రావు అన్నారు.గురువారం మంత్రి, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, పోలీస్ కమిషనర్ సునీల్ దత్ లతో కలిసి ఖమ్మం పత్తి మార్కెట్ యార్డులో బుధవారం రాత్రి జరిగిన అగ్ని ప్రమాద ఘటన స్థలాన్ని సందర్శించి పరిశీలించారు.ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ, వ్యవసాయ మార్కెట్ యార్డులో రాత్రి జరిగిన సంఘటన దురదృష్టకరమని, దీనికి గల కారణాలు ఇంకా తెలియరాలేదని, ప్రస్తుతం పోలీసుల విచారణలో ఉందని అన్నారు. ప్రమాదంలో పత్తి బేల్లు తగలబడుతున్నాయని తెలిసిన వెంటనే నష్ట నివారణ చర్యలకు ఆదేశించామని, 10 నిమిషాలలో ఫైర్ ఇంజన్ రావడం వల్ల ప్రమాద విస్తృతి తగ్గిందని మంత్రి తెలిపారు.భవిష్యత్తులో ఇలాంటి ప్రమాదాల నివారణకు, ప్రమాదం ఎందుకు జరిగిందో కారణాలు తెలుసుకోవాల్సి ఉందని, మార్కెట్ లో ఉన్న భద్రత ఏర్పాట్లు వంటి అంశాలను పరిగణనలోకి తీసుకొని సరైన నివేదికను ప్రభుత్వానికి అందించాల్సిందిగా అధికారులను ఆదేశించడం జరిగిందని అన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు మార్కెట్ ను ఆదర్శవంతంగా తీర్చిదిద్దేందుకు 100 కోట్ల రూపాయలతో ఆధునీకరణ పనులు ప్రారంభిస్తామని, త్వరలోనే ఆ పనులకు శంకుస్థాపన చేయడం జరుగుతుందని అన్నారు. మార్కెట్ కు చుట్టూ ఉండే రోడ్లు విశాలంగా, ట్రాఫిక్ ఇబ్బంది లేకుండా ఉండాలని, మన మార్కెట్ పూర్తి స్థాయిలో పరిశుభ్రంగా ఉండాలని అన్నారు. హైదరాబాద్ లో వెయ్యి కోట్లు గాని, రెండు వేల కోట్లు గాని ఖర్చు పెట్టి మెగా మార్కెట్ అభివృద్ధికి ప్రభుత్వం ఆలోచిస్తుందని, విమానాశ్రయం దగ్గరలో ఔటర్ రింగ్ రోడ్డు, రీజినల్ రింగ్ రోడ్ మధ్యలో 400 ఎకరాలలో ఈ మార్కెట్ అభివృద్ధి చేయడం జరుగుతుందని అన్నారు. వరంగల్, నిజామాబాద్, ఖమ్మం వంటి పెద్ద పెద్ద మార్కెట్ లు అభివృద్ధి చేసేందుకు నివేదికలు సిద్ధం చేస్తున్నామని, రైతులకు వ్యాపారులకు సౌకర్యంగా ఉండే విధంగా, ఎవరు నష్టపోకుండా ఉండే విధంగా కొత్త మార్కెట్ నిర్మాణం ఉంటుందని అన్నారు. నూతన మార్కెట్ అందుబాటులోకి వచ్చేలోగా మిర్చి పంటను పత్తి మార్కెట్లో కూడా అందుబాటులోకి తీసుకొని రావాలని అన్నారు. గతంలో సిద్దారెడ్డి కళాశాల ఉండే ప్రదేశంలో పత్తి మార్కెట్, పక్కన కూరగాయల మార్కెట్ ఏర్పాటు చేయడం జరిగిందని, దీనిని ప్రస్తుతం ఆదర్శవంతంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. ప్రస్తుతం ఇక్కడ మిర్చి ఘాటు అధికంగా అయినందున మద్దులపల్లిలో కొత్త మార్కెట్ ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. ఖమ్మం ప్రజలకు, రైతులకు, వ్యాపారులకు అసౌకర్యం కలగకుండా అధికారులు చర్యలు చేపట్టాలని, అగ్ని ప్రమాదానికి గల కారణాలను కనిపెట్టి పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. మార్కెట్ నిర్మాణం కలెక్టర్ నిరంతరం పర్యవేక్షించాలని, వర్షాకాలంలోపు మార్కెట్ కు స్వరూపం రావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ పునుకొల్లు నీరజ, నగర పాలక సంస్థ కమీషనర్ అభిషేక్ అగస్త్య, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ, జిల్లా మార్కెటింగ్ అధికారి అలీమ్, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, మార్కెట్ కమిటీ చైర్మన్, వైస్ చైర్మన్, కార్పొరేటర్లు, ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు, రైతులు, ట్రేడర్లు, పాల్గొన్నారు.

# ఖమ్మంలో రియల్ బూమ్

-కొత్త ఏడాదిలో.. కొత్త ఆశలు

-భూమిని నమ్ముకున్న వారు భాగ్యవంతులు





**ఖమ్మం టౌన్, సూర్య న్యూస్:**
కొత్త ఏడాది ఆరంభంలో రియల్ భూమ్ ఉపందుకుంది. నిన్నటి వరకు స్తబ్దుగా ఉన్న ఖమ్మం మార్కెట్ ఏడాది ప్రారంభంలో ఆశాజనకంగా ఉంది. తెలంగాణ , ఆంధ్రప్రదేశ్ కు ఖమ్మం సరిహద్దు కావడంతో ప్లాట్లు, ఇళ్లు కావలసిన వారు ఇటు వైపు ఆసక్తి చూపిస్తున్నారు. హైదరాబాద్ తర్వాత అంతటి అభివృద్ధి చెందుతున్న నగరంగా ఖమ్మం పేరు సంపాదించింది. జాతీయ రహదారులతో ఔటర్ రింగ్ రోడ్డు గా ఏర్పడుతున్నడంతో కొనుగోళ్లకు కస్టమర్స్ ఇటువైపు మక్కువ చూపుతున్నారు. ఖమ్మం నుంచి వరంగల్, హైదరాబాద్, భద్రాద్రి, ఏపీలోని విశాఖపట్నం, విజయవాడ మార్గాల్లో రియల్ ఎస్టేట్ వ్యాపారం ఆశాజనకంగా ఉంది. డిటిసిపి, రేరా అనుమతులు ఉన్న ఎస్టేట్స్ కు మంచి డిమాండ్ ఉంది.

**ఈనాటి పెట్టుబడులు.. రేపటి మీ పిల్లల బంగారు భవిష్యత్తుకు పునాదులు:**
తెలంగాణలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ఖమ్మం నగర కార్పొరేషన్ అతి చేరువలో డెవలప్మెంట్ చేయబడుతూ మీ పెట్టుబడికి పదింతల రాబడిని అందించే ధ్యేయంతో శ్రీ వెంకటేశ్వర గార్డెన్స్ అండ్ ఎస్టేట్స్ ముందుకు సాగుతోంది. శ్రీ వెంకటేశ్వర గార్డెన్స్ అండ్ ఏస్టేట్స్ ఆధ్వర్యంలో. హనుమాన్ నగర్ 1, 2, 3, (మంచుకొండ), ఆరెంజ్ సిటీ (ఆరెంపుల), గ్రీన్ సిటీ (చింతగుర్తి), శ్రీ వారాహి (అమ్మపాలెం) వంటి ప్రతిష్టాత్మకమైన వెంచర్స్ ను చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ పొట్ట చంద్రశేఖర రావు నిర్వహిస్తున్నారు. అందరికీ అందుబాటు ధరల్లో డిటి సిపి, రేరా అనుమతులతో ఓపెన్ ప్లాట్లు అందిస్తూ క్వాలిటీ కన్స్ట్రక్షన్ తో ఇండిపెండెంట్ హౌసెస్, లగ్జరీ అపార్ట్మెంట్స్ అందజేస్తున్నారు. ప్రభుత్వ నియమ నిబంధనలకు అనుగుణంగా ఉన్న రియల్ ఎస్టేట్ దారులను ప్రోత్సహించాలని వెంచర్స్ నిర్వాహకులు కోరుతున్నారు. అనుమతి లేని వాటిపై అధికారులు తగు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు.



పొట్ట చంద్రశేఖర రావు.
చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్

# సూర్య క్యాలెండర్ ఆవిష్కరించిన మందా కృష్ణ మాదిగ





**ఖమ్మం టౌన్, సూర్య న్యూస్:**
సూర్య దినపత్రిక ఇంగ్లీష్ మాస సంవత్సరం 2025 క్యాలెండర్ ను ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మంద కృష్ణ మాదిగ, టీయూ డబ్ల్యూజే ఐజేయు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే రామనా రాయణ ఆవిష్కరించారు. గురువారం ఖమ్మం పర్యటనకు వచ్చిన కృష్ణ మాదిగ సూర్య విలేకరి చెరుకుపల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలోస్థానిక ఆర్ అండ్ బి అతిథి గృహం ప్రాంతంలో క్యాలెండర్ ఆవిష్కరణ కార్య క్రమంలో పాల్గొన్నారు. సూర్య విలే కరులు తదితరులు పాల్గొన్నారు. ఎన్ సెవెన్ స్టూడియో కు విచ్చేసిన టీయూడబ్ల్యూజే ఐజేయు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే రామనారాయణ ను స్టూడియో యజమాని నందిగామ రాజ్ కుమార్ శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో రాష్ట్ర సాంస్కృతిక కళాకారుడు ఏపూరి సోమన్న, ఎంజేఎఫ్ జాతీయ సలహాదారుడు గుంజలూరి దేవేందర్, ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు గుద్దేటి రమేష్ బాబు, కళ్యాణ్ చక్రవర్తి, అమరవరపు కోటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

# నేటి దినపత్రిక సూర్య క్యాలెండర్‌ను ఆవిష్కరించిన తమ్మిన్ని నాగేశ్వరరావు

**రఘునాథపాలెం సూర్య మేజర్ న్యూస్**
జనవరి 16 రఘునాథపాలెం మండలం చింతగుర్తి గ్రామ పంచాయతీ కార్యాలయంలో సెక్రటరీ, ఇందిరమ్మ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో మాజీ సర్పంచ్ తమ్మిన్ని నాగేశ్వరరావు సూర్య పత్రిక క్యాలెండర్ ను ఆవిష్కరించారు ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో తమ్మిన్ని



మాట్లాడుతూ ప్రజల సమస్యలు వెలికితీయడంలో పత్రికలు ఉపయోగకరంగా ఉంటాయని పలు సమస్యలపై ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్లడానికి పత్రికలు పనిచేస్తాయని అన్నారు ఈ కార్యక్రమంలో చింతగుర్తి గ్రామ పంచాయతీ సెక్రటరీ, ఇందిరమ్మ కమిటీ సభ్యులు తమ్మిన్ని నాగేశ్వరరావు, మేరపోగు



భరత్, మాలోతు కవిత, సురభి అహల్య, చెవుల మహేష్, స్వర్గం రేణుక, లింగనబోయిన ఉమా తదితరులు పాల్గొని సూర్య పత్రిక క్యాలెండర్ ను ఆవిష్కరించారు.

## వేల గొంతుకలు లక్షల డప్పులు కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

### డాక్టర్ మెంతన వసంతరావు



ఇల్లందు టౌన్,సూర్య (మేజర్ న్యూస్) వేల గొంతుకలు లక్షల డప్పులు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు డాక్టర్ మంతెన వసంతరావు తెలిపారు. గురువారం ఇల్లందు, టేకులపల్లి, ఆళ్లపల్లి,గుండాల మండలాల ఎమ్మార్పీఎస్ కార్యకర్తల సన్నాహక్క సమావేశం పాల్వంచలో జరిగింది. ఫిబ్రవరి 7న పాల్వంచలో జరిగే వేల గొంతుకలు లక్షల డప్పులు అనే కార్యక్రమానికి ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక నాయకులు అధ్యక్షులు మందకృష్ణ మాదిగ రానున్నారని డాక్టర్ మంతెన వసంతరావు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు నాలుగు మండలాల్లోని ఎమ్మార్పీఎస్ సోదర సోదరీమణులు నాయకులు ప్రజాప్రతినిదులు పాల్వంచకు ఏడున వేలాదిగ తరలి రావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మెంతన ప్రభాకర్, కోంద్రు లక్ష్మీనారాయణ, కొప్పుల బాబు, కొప్పుల లాలయ్య, వెనగంటె అర్చనయ్య, మెంతన సత్యనారాయణ,రాష్ట్ర కన్వీనర్ బొమ్మర సత్యం, బొమ్మల జగన్మోహన్రావు పాల్గొన్నారు.

## డాకింగ్ ప్రయోగంలో ఇండియా విజయం

### హర్షం వ్యక్తం చేసిన జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు చీకటి కార్తీక్




చుంచుపల్లి,సూర్య (మేజర్ న్యూస్)– అమెరికా, రష్యా, చైనా దేశాల తర్వాత డాకింగ్ ప్రయోగం విజయవంతం చేసిన నాలుగో దేశంగా ఇండియా నిలవడం పట్ల భద్రాద్రి కొత్తగూడెం జిల్లా యూత్ కాంగ్రెస్ హర్షం వ్యక్తం చేసింది. కొత్తగూడెం విద్యానగర్ లోని రెవిన్యూ మంత్రి పొంగులేటి క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు చీకటి కార్తీక్ మాట్లాడుతు భవిష్యత్తులో అంతరిక్షంలో భారత స్పేస్ స్టేషన్ ఏర్పాటుకు, చంద్రునిపై మానవున్ని పంపేందుకు ఈ సాంకేతికత చాలా అవసరం అవుతుందన్నారు. అమెరికా, రష్యా, చైనా దేశాల తర్వాత అంతరిక్షంలోడాకింగ్ ప్రయోగం విజయవంతంగా అమలు చేసిన నాలుగో దేశంగా నిలిచి చరిత్ర సృష్టించిందని, ఇస్రో శాస్త్రవేత్తలను కృతజ్ఞతలు తెలిపారు. అంతరిక్షంలో అనేక ప్రయోగాలు జరిపేందుకు మన శాస్త్రవేత్తలు చేసిన కృషి అమోఘమని భవిష్యత్ లో యువత దీన్ని ఆదర్శంగా తీసుకుని ముందుకు వెళ్ళాలని ఆశించారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ పాల సత్యనారాయణ రెడ్డి, జిల్లా జనరల్ సక్రెటరీలు గులాం మతిన్, కుంచం వెంకటేష్, కసనబోయిన రామూర్తి, (రాము), పల్లి ప్రణయ్, తాటి పవన్, కొత్తగూడెం టౌన్ ప్రేసిడెంట్ మద్దెల జయ సూర్య, చుంచుపల్లి మండలం ప్రేసిడెంట్ అంతడుపుల శివ కుమార్, టౌన్ వైస్ ప్రెసిడెంట్ అల్లెపు రాజు, సాయి ప్రకాష్, తదితరులు పాల్గొన్నారు.

## ఐఎఫ్టియుల విలీన సభను జయప్రదం చేయండి

### గుండాల సెంటర్లో పోస్టర్ ఆవిష్కరణ



గుండాల, సూర్య (మేజర్ న్యూస్)– ఈనెల 18న కొత్తగూడెంలో జరుగు ఐఎఫ్టియు ల విలీన సభను కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని భారత కార్మిక సంఘాల సమాఖ్య(ఐఎఫ్టియు) గుండాల ఏరియా కమిటీ కార్యదర్శి యాసారపు వెంకన్న పిలుపునిచ్చారు.గురువారం గుండాల సెంటర్లో ఐఎఫ్టియు ల వీలీనసభ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో బలమైన విప్లవ కార్మికోద్యమ నిర్మాణానికి,ఉద్యమ విస్తరణకు ఈనెల 18న కొత్తగూడెంలో రెండు ఐఎఫ్టియులు విలీన మవుతున్నాయని అన్నారు.ఈ విలీన సభకు ఐఎఫ్టియు ల జాతీయ అధ్యక్షులు డాక్టర్ అపర్ణ, సాధినేని వెంకటేశ్వరావు, జాతీయ ప్రధాన కార్యదర్శి టి. శ్రీనివాస్, జాతీయ ఉపాధ్యక్షులు బి ప్రదీప్, పి ప్రసాద్ ముఖ్య వక్తలుగా హాజరై ప్రసంగిస్తారని తెలిపారు. అన్ని రంగాల కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు బానోత్ లాలు, మానాల ఉపేందర్, చింత నర్సన్న, గడ్డం నాగేష్, తాటి కృష్ణ, గుర్రం విజయ్ రాజు పాల్గొన్నారు.

## అన్ని పార్టీల సహకారంతోనే కొవ్వూరు రైల్వే లైన్ సాధించాం





### ఇదే స్పూర్తితో కొండపల్లి, చంద్రుగొండ, నూతన రైల్వే లైను కోసం ఉద్యమానికి శ్రీకారం

### ప్రజా పోరాటంతోనే ఏదైనా సాధించవచ్చు

### కొవ్వూరు రైల్వే లైన్ సాధన కమిటీ చైర్మన్ కొదమసింహం పాండురంగ చార్యులు

చంద్రుగొండ సూర్య (మేజర్ న్యూస్)– ఎన్నో ఏళ్ల నాటినుండి తెలంగాణ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలు కలలు కన్న కొవ్వూరు రైల్వే లైన్ నిర్మాణానికి ప్రజలు చేసిన పోరాటం ఫలించిందని. అదే స్ఫూర్తితో ఆంధ్రప్రదేశ్ లోని కొండపల్లి నుంచి తెలంగాణ రాష్ట్రంలోని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చంద్రుగొండ మండలం వరకు నూతన రైల్వే లైన్ నిర్మాణం కొరకు మరో అంకురార్పణ కు శ్రీకారం చుట్టడం జరిగిందని కొవ్వూరు రైల్వే లైన్ సాధన కమిటీ చైర్మన్ కొదమసింహం పాండురంగ చార్యులు అన్నారు. గురువారం చంద్రుగొండ గ్రామపంచాయతీ కార్యాలయంలో ఆయన అఖిలపక్ష నాయకులతో కలిసి పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భద్రాచలం రోడ్ కొవ్వూరు నూతన రైల్వే లైన్ నిర్మాణం కోసం 54 ఏళ్లగా అఖిలపక్ష నాయకులతో కలిసి చేసిన పోరాటం, రెండు రాష్ట్రాల ప్రజల కృషి, నేడు కొవ్వూరు రైల్వే లైన్ నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం ముందుకు వచ్చి పనులు ప్రారంభించిందన్నారు. ఇది ఏ ఒక్కరి విజయం కాదని ఇది అందరి విజయమన్నారు. ఈ రైల్వే నిర్మాణం కోసం 16 సార్లు ఢిల్లీకి వెళ్లి ఢిల్లీలో ఉన్న కేంద్ర మంత్రులను, ఎంపీలను, కలవడం జరిగిందన్నారు. అయినా కూడా ఫలితం లేకపోవడంతో తానే స్వయంగా కొత్తగూడెం నుంచి కొవ్వూరు వరకు పాదయాత్రకు శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు. ఈ పాదయాత్రకు రెండు రాష్ట్రాల ప్రజల నుంచి విశేష స్పందన లభించిందన్నారు. దాని ఫలితమే 2014లో తమ ఉద్యమం కేంద్ర ప్రభుత్వంలోని ఎల్లో బుక్కులో ఎంట్రీ అయిందన్నారు. దీని ద్వారానే 2024 లో కొవ్వూరు లైన్ కు నిధులు మంజూరు చేస్తూ జీవోను విడుదల చేయడం జరిగిందన్నారు. ఈ ఉద్యమానికి చంద్రుగొండ లో ఉన్న అన్ని పార్టీల నాయకులు కూడా తనకు సహాయ సహకారాలు అందించడంతోపాటు తన ఉద్యమంలో అడుగులో అడుగై తన వెంట నడిచారన్నారు. అదే స్ఫూర్తితోనే నేడు కొండపల్లి, చంద్రుగొండ, రైల్వే లైన్ నిర్మాణం కొరకు చంద్రుగొండ లోనే మలిదశ పోరాటానికి అంకురార్పణ చేస్తున్నట్లు తెలిపారు. ఈ రైల్వే లైన్ నిర్మాణం వల్ల ఎంతోమందికి జీవన ఉపాధితో పాటు, 5 రాష్ట్రాలకు ప్రయాణ దూరం తగ్గటంతో ప్రయాణికులకు మేలు జరుగుతుందన్నారు. త్వరలోనే ఆంధ్రప్రదేశ్ లోని ఎన్టీఆర్, కృష్ణ, జిల్లాలోని తిరువూరు, కథంపాడు, ఏ కొండూరు, మైలవరం, తెలంగాణ రాష్ట్రంలోని ఖమ్మం జిల్లా భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని పెనుబల్లి, అన్నపురెడ్డిపల్లి, చంద్రుగొండ, మండలాల్లో పర్యటించి రైల్వే లైన్ నిర్మాణం గురించి వివరించి అన్ని పార్టీలను కలుపుకొని కమిటీలు వేయడం జరుగుతుందన్నారు. అదేవిధంగా ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, రాష్ట్రాల ముఖ్యమంత్రులను, అలాగే ఉపముఖ్యమంత్రులను, మంత్రులను కూడా కలిసి తమ పోరాటానికి మద్దతు ఇవ్వాలని కోరుతామన్నారు. ప్రజలు కూడా తాము చేస్తున్న ప్రయత్నానికి ముందుకు వచ్చి రైల్వే లైన్ నిర్మాణానికి తమ వంతు సహాయ సహకారాలు అందించాలన్నారు. అలాగే రైల్వేకు అత్యంత లాభదాయంగా ఉన్న ఈ ప్రాంతంపై రైల్వే అధికారులకు చిన్న చూపు ఉందన్నారు. భద్రాచలం రోడ్ నుంచి డోర్నకల్ వరకు ట్రాకులు సరిగా లేకపోవడంతో రైలు కుదుపులకు గురవుతున్నాయని దీని ద్వారా ప్రయాణికులు కూడా భయభ్రాంతులకు గురవుతున్నారని ఇప్పటికైనా రైల్వే అధికారులు రైల్వే ట్రాక్ లకు పూర్తిస్థాయిలో మరమ్మత్తులు చేయించాలన్నారు. ఈ సందర్భంగా అఖిలపక్ష నాయకులు అందరూ పాండురంగ చార్యులను శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ మాజీ స్టాండింగ్ కమిటీ మెంబర్ మాజీ జెడ్పిటిసి కొనగండ్ల వెంకటరెడ్డి, కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొదుమూరి దయాకర్ రావు, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు ధారా వెంకటేశ్వరరావు (బాబు), కాంగ్రెస్ పార్టీ మండల సీనియర్ నాయకులు తుమ్మలపల్లి సురేష్, బిజెపి పార్టీ మండల అధ్యక్షుడు నల్లమోతు రఘుపతి రావు, సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎస్కే ఉమర్, బిజెపి జిల్లా నాయకులు బోగి కృష్ణయ్య, ఐ.ఎన్.టి.యుసి నాయకులు బాబా, మల్లెం వెంకటేశ్వర్లు, దొడ్డపనేని శేషగిరిరావు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పథకాలు పారదర్శకంగా లబ్ధిదారులకు అమలు చేయాలి





### లబ్ధిదారుల ఎంపిక గ్రామసభ ద్వారానే ఆమోదం పొందాలి

### అధికారులు ప్రజలకు జవాబుదారీతనం గా ఉండాలి

### మండల ప్రత్యేక అధికారి సంజీవరావు

చంద్రుగొండ, సూర్య (మేజర్ న్యూస్) – ప్రభుత్వ పథకాలను అర్హత కలిగిన లబ్ధిదారులకు పారదర్శకంగా అమలు చేయాలని చంద్రుగొండ మండల స్పెషల్ ఆఫీసర్ సంజీవరావు అన్ని శాఖల అధికారులకు ఆదేశించారు. గురువారం చంద్రుగొండ రైతు వేదికలో ప్రభుత్వ పథకాల అమలు తీరు, లబ్ధిదారుల ఎంపికకు సంబంధించి అన్ని శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం సూచించిన సూచనలను అధికారులకు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలు అమలుకు అర్హులైన లబ్ధిదారుల ఎంపికకు అవసరమైన గ్రామసభలను పకడ్బందీగా, జవాబుదారీతనం గా నిర్వహించాలని ఆయన సూచించారు. పథకాల అమలు కోసం నేటి నుంచి ఫీల్డ్ సర్వే నిర్వహించాల్సి ఉందన్నారు. రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్ల పథకాలకు సంబంధించి ఈనెల 21 నుంచి 23 తేదీ లోపు అన్ని గ్రామ పంచాయతీల్లో గ్రామసభలు నిర్వహించాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా అమలు చేసే ఈ నాలుగు పథకాలకు సంబంధించిన లబ్ధిదారుల జాబితాలు. గ్రామసభల ఆమోదం పొందవలసి ఉంటుందన్నారు. పై పథకాలను ఈనెల 26న ప్రారంభించడానికి సీఎం రేవంత్‌రెడ్డి గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్టు చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న నాలుగు పథకాల అమలులో అధికారుల పాత్ర కీలకమన్నారు. ప్రతి ఒక్కరికి జవాబుదారీతనంగా ఉంటూ అర్హత కలిగిన లబ్ధిదారులను ఎంపిక చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ బి సంధ్యారాణి ఎంపీడీవో బయ్యారపు అశోక్, డిప్యూటీ తహశీల్దార్ ఎల్ ప్రసన్న, మండల వ్యవసాయ శాఖ అధికారి జి వినయ్, అన్ని శాఖల ఏఈలు, ఏపీఎం, పంచాయతీ కార్యదర్శులు, ఏఈఓ లు, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

# యువతలో నిత్యం క్రీడా చైతన్యం నింపుతున్న డి.వై.యఫ్.ఐ,యస్.యఫ్.ఐ

**-ఖమ్మం జిల్లా వ్యాప్తంగా విస్తృతంగా డి.వై.యఫ్.ఐ,ఐద్వా,యస్.యఫ్.ఐ క్రీడోత్సవాలు,ముగ్గుల పోటీలు.**
**-డి.వై.యఫ్.ఐ రాష్ట్ర కమిటీ సభ్యుడు చింతల.రమేష్.**
**-చిమ్మపుడి లో జరిగిన వాలీబాల్ టోర్నమెంట్ విజేతలకు బహుమతుల ప్రదానోత్సవం**




రఘునాధపాలెం,(మేజర్ న్యూస్):
నిత్యంవిద్యార్థుల,యువకుల,మహిళల ప్రజా సమస్యలపై పోరాడుతూనే యువతలో క్రీడా చైతన్యం నింపుతూ సంక్రాంతి పండుగ సందర్భంగా ఖమ్మం జిల్లా వ్యాప్తంగా విస్తృతంగా క్రీడలను,ముగ్గుల పోటీలను నిర్వహించడం జరిగిందని డి.వై.యఫ్.ఐ రాష్ట్ర కమిటీ సభ్యుడు చింతల రమేష్ తెలిపారు.స్థానిక చిమ్మపుడి గ్రామంలో డి.వై.యఫ్.ఐ,యస్.యఫ్.ఐ గ్రామ కమిటీల ఆధ్వర్యంలో జరిగిన మండల స్థాయి వాలీబాల్ టోర్నమెంట్ విజయవంతంగా ముగించుకొని విజేతలకు బహుమతుల ప్రదానోత్సవం కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ టోర్నమెంట్ లో మొదటి స్థానంలో హర్యతండ టీమ్,రెండవ స్థానంలో గణేస్వరం టీమ్,మూడవ స్థానంలో చిమ్మపుడి టీమ్ విజేతలుగా గెలిచారు. విజేత లకు బహుమతులు దాత కోటేరు.యల్.ఐ.సి వెంకటరెడ్డి ,నిర్వహణ కమిటీ సభ్యులు బహుమతులను అందజేశారు.ఈ సందర్భంగా జరిగిన బహుమతుల ప్రధానోత్సవ సభలో డి.వై.యఫ్.ఐ రాష్ట్ర కమిటీ సభ్యుడు చింతల.రమేష్ మాట్లాడుతూ, గత అనేక సంవత్సరాలుగా చిమ్మపుడి గ్రామంతో పాటు జిల్లాలో అనేక గ్రామాలలో ప్రతి సంక్రాంతి పండుగ సందర్భంగా విస్తృతంగా క్రీడా పోటీలను,ముగ్గుల పోటీలను దాతల సహకారంతో నిర్వహిస్తున్నామని ఆయన అన్నారు.నిత్యం విద్యార్థుల, యువకుల,మహిళల ప్రజా సమస్యలపై పోరాడుతూనే యువతలో క్రీడా చైతన్యం నింపుతూ సంక్రాంతి పండుగ సందర్భంగా ఖమ్మం జిల్లా వ్యాప్తంగా విస్తృతంగా క్రీడలను,ముగ్గుల పోటీలను నిర్వహించడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో డి.వై.యఫ్.ఐ ,యస్.యఫ్.ఐ గ్రామ,మండల నాయకులు దొంతు.గణేష్, దశరథ. వీరబాబు,వినోద్,వినయ్,జోనెబోయిన. నవీన్,షేక్.నఫీర్, సమీర్, అజయ్,సురేష్,వెంకటేష్,సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# కిడ్నీ వ్యాధి బాధితుడికి ఆర్థిక సాయం



సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:
మండల పరిధిలోని కిష్టారం గ్రామం అంబేద్కర్ నగర్ కాలనీలో గత కొంతకా లంగా కిడ్నీ,లివర్ సంబం ధిత వ్యాధితో బాధపడుతున్న బుర్ర తుకారం (రవీంద్ర) కుటుంబానికి స్థానిక ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు మట్టా దయానంద్ విజయకుమార్ ముఖ్య అనుచరుడు సింగరేణి ఐ.ఎన్.టి.యు.సి కార్యదర్శి నరుకుళ్ళ అప్పారావు 5000 రూపాయలు ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో ఎన్.టి.ఆర్ , పిల్లి.పుల్లయ్య, అంబేద్కర్ నగర్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# సీసీ రోడ్డు పనులు ప్రారంభం



ఎర్రుపాలెం, సూర్య మేజర్ న్యూస్ :-
ఎర్రుపాలెం టౌన్ బీసీ కాలనీ ఎన్ఆర్ ఈజీఎస్ నిధులతో సిసి రోడ్డు పను లు గురువారం టౌన్ కాంగ్రెస్ కమిటీ నాయకు లు షేక్ ఇస్మాయిల్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జిలు కంచర్ల వెంకట నరసయ్య కడియం శ్రీనివాసరావు గుడేటి బాబురావు మాజీ సర్పంచులు మొగిలి అప్పారావు గుర్రాల పుల్లారెడ్డి ఎస్సీ సెల్ అధ్యక్షుడు దేవరకొండ శ్రీనివాసరావు దేవరకొండ, షేక్ సాబాషా, చిన్న వెంకటేశ్వర్లు , ఎస్. రాజేష్,బాజీ, ఏడుకొండలు,ఎస్. శ్రీనివాసరావు ,జానకి శివ తదితరులు పాల్గొన్నారు.


# హలో మాదిగ.. చలో హైదరాబాద్

**- మందకృష్ణ మాదిగ పిలుపు**
**- లక్ష డప్పులు వేయి గొంతుల పాటల సిడి ని ఆవిష్కరించిన మందకృష్ణ మాదిగ**
**-ఖమ్మం లోని ఎన్ 7 స్టూడియోస్ లో అట్ట హసంగా సిడి ఆవిష్కరణ వేడుకలు**



ఖమ్మం (సూర్య బ్యూరో):
వచ్చే నెల ఫిబ్రవరి 7న హైదరాబాద్ లో తలపెట్టిన లక్ష డప్పులు వేయి గొంతుల కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు రూపొందించిన పాటల సిడి ని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు, ఎస్సీ వర్గీకరణ ఆశాజ్యోతి మన్యశ్రీ మందకృష్ణ మాదిగ ఆవిష్కరణ చేశారు.ఖమ్మం లోని మామిళ్లగూడెం ఆర్ అండ్ బి అతిథి గృహం సమీపంలో ఉన్న ఎన్ 7 స్టూడియోస్ లో ఈ పాటల సిడి ని ప్రజా యుద్ధ నౌక ఏపూరి సోమన్న తో కలిసి మంద కృష్ణ మాదిగ అట్ట హసంగా గురువారం ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా మందకృష్ణ మాదిగ మాట్లాడుతూ... హైదరాబాదులో జరిగే లక్ష డప్పులు... వేల గొంతు కుల కార్యక్రమం కానీ విని ఎరుగని రీతిలో జరగబోతుందని, ఎస్సీ వర్గీకరణ ను రాష్ట్రంలో తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ పెద్ద ఎత్తున రాష్ట్ర నలుమూలల నుంచి కళాకారులు, మేధావులు సబండవర్గాలు తరలిరాబోతున్నాయని తెలిపారు. ఎస్సీల న్యాయబద్ధమైన డిమాండ్ ఎస్సీ వర్గీకరణను తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ తలపెట్టిన ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు ఫిబ్రవరి 7 న లక్షలదిగా హైదరాబాద్ తరలిరావాలని ఆయన పిలుపునిచ్చారు. ఖమ్మంలోని ఎన్ 7 స్టూడియోస్ రికార్డింగ్ థియేటర్ చైర్మన్ నందిగామ రాజ్ కుమార్ జానీ ఆధ్వర్యంలో 20 పాటలతో సిడి ని రూపొందించడం అభినందనీయమని అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రజా యుద్ధ నౌక ఏపూరి సోమన్న,గిద్దె గళం గిద్దె రామ నర్సయ్య, ఎన్7 స్టూడియోస్ రికార్డింగ్ థియేటర్ చైర్మన్ నందిగామ రాజ్ కుమార్ జానీ,మ్యూజిక్ డైరెక్టర్ బొమ్మెర అరవింద్, వినయ్, బలరాం,దగ్గుపాటి రమా దేవి,సినిమాటిక్ శ్యామ్,సినిమా డైరెక్టర్ సాయి,సింగర్ అక్బర్,రచయిత కొమ్ము రవి,టెక్నీకల్ టీమ్ వాసు,కిరణ్, ప్రసాద్,శ్రావణ్,సందీప్,ముష్టికుంట్ల ప్రవీణ్, జాక్సన్ పలువురు జర్నలిస్టులు, నగర ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రధానమంత్రి బీమా చెక్కుల అందజేత



తిరుమలాయపాలెం, సూర్య మేజర్ న్యూస్ :-
మండలంలోని తెలంగాణ గ్రామీణ బ్యాంకు పరిధిలో ప్రధానమంత్రి బీమా యోజన చెక్కుల ను బ్యాంకు మేనేజర్ ఎస్ కె మున్నా వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. బ్యాంక్ మేనేజర్ మాట్లాడుతు ప్రధానమంత్రి జీవన బీమా యోజన పథకమును ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని ఆయన తెలిపారు. ప్రతి ఒక్క ఖాతాదారుడు ఏదైనా ప్రమాదం జరిగిన అనారోగ్యంతో మరణించినట్లయితే ఆ యొక్క కుటుంబానికి ఎంతో ఆర్థికంగా ఉపయోగపడుతుందని బ్యాంకు మేనేజర్ తెలిపారు.రఘునాథ పాలెం గ్రామానికి చెందిన అంగడి నాగమణి ఇటీవల మరణించింది. ఆ కుటుంబానికి జాయింట్ ఖాతా ఉండడంతో వారి కుమారులకు 2 లక్షల రూపాయల చెక్కును ఆమె కుమారుడైన కార్తీక్ అందజేశారు. సుబ్లేదు తెలంగాణ బ్యాంకు పరిధిలో పదిమందికి రెండు లక్షల రూపాయల చొప్పున 20 లక్షలు మంజూరయ్యాయని తెలిపారు. 436 రూపాయలతో ప్రతి ఖాతాదారుడు జీవిత బీమా చేసుకోవాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ ఆఫీసర్స్ సైదులు శశాంక్ క్యాషియర్ ఉపేందర్, రైతులు గండమళ్ళ సుందర్రావు రాంబాబు, ధనరాజ్ బ్యాంకు సిబ్బందితదితరులు పాల్గొన్నారు.

# ఎటర్నా సీడ్స్ ఆధ్వర్యంలో మిరప తోటలో క్షేత్ర ప్రదర్శన

**- శ్రీ చరణ్ సీడ్స్ పాతర్లపాడు వారి సారధ్యంలో ముఖ్య అతిథి ఎటర్నా సీడ్స్ కంపెనీ రీజనల్ మేనేజర్ శ్రీనివాస్ మరియు శ్రీ చరణ్ సీడ్స్ ప్రొప్రైటర్ పులకాని.ఉపేందర్ రెడ్డి**




తిరుమలాయపాలెం, సూర్య మేజర్ న్యూస్ :-
రాయిపాడు గ్రామ పరిధిలోని అప్పన్నగూడెం గ్రామంలో కోడి సైదులు మిర్చి తోటలో క్షేత్ర ప్రదర్శన నిర్వహించారు . ఈ సదస్సుకు ఎటర్నా సీడ్స్ కంపెనీ రీజనల్ మేనేజర్ శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఎటర్నా సీడ్స్ కంపెనీ వారి నయనతార మిరప రకం రైతులను లాభాల బాటిలో ఉంచేలా తోడ్పడుతుంది అన్నారు ప్రస్తుతం ఉన్న వాతావరణ పరిస్థితులకు అనుకూలంగా రోగనిరోధక మరియు తెగుళ్ళను తట్టుకొనే శక్తి కలిగి ఉండడం ఎటర్నా సీడ్స్ విత్తనాల యొక్క ప్రత్యేకత. ఈ రకం ఏపుగా పెరిగి కాయ రంగు,పరిమాణం మొదటి కోత నుండి చివరి కోత వరకు ఒకే విధంగా ఉంటుంది. కాయ పరిమాణంతోపాటు గింజలు ఎక్కువగా ఉండటం వల్ల పంట దిగుబడి అధికంగా ఉంటుంది అని, నాణ్యమైన విత్తనాలు అందించడంలో ఎటర్నా సీడ్స్ సంస్థ ఎప్పుడు ముందు ఉంటుందని పేర్కొన్నారు. రైతు కోడి సైదులు మాట్లాడుతూ ప్రస్తుత వాతావరణ పరిస్థితులకు అనుకూలంగా ఈ విత్తనాన్ని ఎంచుకోవడం ద్వారా పెట్టుబడి వ్యాయం తగ్గడంతో పాటు అధిక దిగుబడి వచ్చే విధంగా రైతుకి ఎంతో భరోసాగా ఉంటుంది ప్రస్తుతం తాను సాగుచేసిన మూడు ఎకరాలలో ఎకరానికి 40 కింటాలు చొప్పున దిగుబడి వస్తుందని ఆనందం వ్యక్తం చేశారు .ఈ కార్యక్రమంలో శ్రీ చరణ్ సీడ్స్ ప్రొప్రైటర్ పులకాని ఉపేందర్ రెడ్డి ఎటర్నా సీడ్స్ కంపెనీ ఎంప్లాయ్ రమేష్ మరియు చుట్టుపక్కల గ్రామాలకు చెందిన రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# సోలార్ ప్లాంట్ ఏర్పాటుకు స్థల పరిశీలన

### -స్థలం ను పరిశీలించిన అదనపు కలెక్టర్ శ్రీజ




**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**

ప్రతీ మండలానికి ఒక సోలార్ ప్లాంట్ ను ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంది. నేలకొండపల్లి మండలం లోని కొత్తకొత్తూరు గ్రామ శివారు లో ఉన్న భూమి ని గురువారం జిల్లా అదనపు కలెక్టర్ పి.శ్రీజ పరిశీలించారు.స్థలం కు సంబంధించిన వివరాలను స్థానిక తహశీల్దార్ ను అడిగి తెలుసుకున్నారు. విద్యుత్ సబస్టేషన్కు ఐదు కిలో మీటర్ల దూరంలో ఉన్న స్థలంలోనే నిర్మించేందుకు చర్యలు తీసుకున్నారు. ఇందులో భాగంగానే కొత్తకొత్తూరు లో నాలుగు ఎకరాల స్థలం ను పరిశీలించారు.సోలార్ పవర్ ప్లాంట్ కు స్థలం అనుకూలంగా ఉందని అధికారులు స్థలం ను పరిశీలించారు.ఈ మేరకు సోలార్ ప్లాంట్ నిర్మాణం కు ఏర్పాట్ల పై అధికారులు చర్చించారు.ఈ కార్యక్రమంలో తహశీల్దార్ జె.మానిక్ రావ్,ఎంపీడీఓ యం.యర్రయ్య మండల పంచాయతీ అధికారి.శివ, పంచాయతీ కార్యదర్శి బి రవి తదితరులు పాల్గొన్నారు.

# టిఆర్ఎస్ (డి) పాదయాత్ర తాత్కాలికంగా వాయిదా

### -టిఆర్ఎస్ (డి) వ్యవస్థాపక అధ్యక్షులు నరాల సత్యనారాయణ



**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):**

తెలంగాణ రాష్ట్రంలో నెలకొన్న పరిస్థితులు గందరగోలంగా ఉన్న ఈ పరిస్థితులలో పాదయాత్రను వాయిదా వేస్తున్నట్లు ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు నరాల సత్యనారాయణ తెలియజేశారు తెలంగాణ వచ్చిన తర్వాత మన నీళ్లు మన నిధులు మన నియామకాల కోసం పోరాటం చేయకపోగా వ్యక్తిగత స్వార్థాల కోసం జరుగుతున్న పోరాటంగా ప్రస్తుత పరిస్థితులు తలపిస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు .తెలంగాణ వస్తే తెలంగాణ రైతాంగం, తెలంగాణ ఉద్యమకారులు, మహిళలు, నిరుద్యోగులు, ఎదురు చూసిన తెలంగాణలో కక్షలు కార్పన్యాలతో అందరిని మరిచిపోయారని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రస్తుత పరిస్థితిలో తెలంగాణలో జరుగుతున్న పరిణామాలను బట్టి చూస్తే పాదయాత్రను వాయిదా వేయడమే మంచిదని నిర్ణయానికి వచ్చినట్లు ఆయన తెలియజేశారు తెలంగాణ వస్తే లక్ష ఉద్యోగాలు వస్తాయని, ప్రతి జిల్లా హైదరాబాదు వలె అభివృద్ధి చెందుతుందని, మన నీళ్లు మన నిధులు మన నియామకాలకు కొదవ ఉండదని ఆశపడ్డ తెలంగాణ మూడున్నర కోట్ల ప్రజలకు గాని, ఉద్యమకారులకు గాని, నిరుద్యోగులకు గాని మింగుడు పడని కరక్కాయ వలె ప్రస్తుత పరిస్థితులు తలపిస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.మిగులు బడ్జెట్ గా ఉన్న తెలంగాణ రాష్ట్రాన్ని అప్పుల రాష్ట్రంగా చేయడంలో పాలకులు అభివృద్ధిని సాధించారని, ఉన్న కట్టడాలను కూలగొట్టిన వారు కొంతమంది, డబ్బును వృధా చేసిన వారు కొంతమంది, డబ్బులు లేక పరిపాలన ఏ విధంగా చేయాలో అర్థం కాని పరిస్థితికి తెలంగాణ రావడం మింగుడు పడడం లేదు అని విమర్శించారు.తెలంగాణ మేధావులతో,ఉద్యమ కారులతో ఒక కమిటీని ఏర్పాటు చేసి ముందుకు పోతామని పాదయాత్రలో పొందుపరచవలసిన విషయాలను, పాదయాత్రలో ప్రజలకు తెలియజేయవలసిన విషయాలను క్షుణ్ణంగా తెలియజేస్తూ రూట్ మ్యాప్ లో సవరణలు చేసి గ్రామీణ రైతాంగంతో, గ్రామీణ ప్రజలతో పాటు, నిరుద్యోగులతో, తెలంగాణ ఉద్యమకారులతో, పట్టణ ప్రాంతాలు పూర్తిస్థాయిలో కలిపే విధంగా రూట్ మ్యాప్ లో సవరణలు చేస్తూ తాత్కాలికంగా వాయిదా వేయడం జరిగిందని రాష్ట్ర అధ్యక్షులు నరాలు సత్యనారాయణ తెలియజేశారు. మరలా పాదయాత్రను ఎప్పుడు ప్రారంభిస్తాము అనే వివరాలు ప్రెస్ మీట్ పెట్టి తెలియజేస్తామని చెప్పారు.

# ఉద్యమాలే రైతులకు ఊపిరి..బాగం

### -తనికెళ్ళలో రైతు సంఘం శాఖ మహాసభ



**కొణిజర్ల సూర్య (మేజర్ న్యూస్)..**

ౖతులు ఎదుర్కొంటున్న పలు సమస్యల పరిష్కారానికి ఉద్యమాలే ఊపిరిగా రైతులు పక్షాన నిలబడతాయని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం అధ్యక్షులు భాగం హేమంతరావు పేర్కొన్నారు. గుమ్మడిల్లి సైదారావు అధ్యక్షతన జరిగిన తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం తనికెళ్ల గ్రామ శాఖ మహాసభను గురువరం నిర్వహించారు.సభలో బాగం పాల్గొని మాట్లాడుతూ నరేంద్ర మోడీ బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వ్యవసాయ రంగం కార్పొరేట్ శక్తులకు ధారాధత్వం చేస్తూ వ్యవసాయ రంగాన్ని దెబ్బతీసేందుకు నిరంతరం కుట్ర చేస్తున్నారని ఆరోపించారు. ఎన్నికల ముందు రైతులకు ఇచ్చిన హామీలు తెలంగాణ ప్రభుత్వం మరిచిపోయుందని రెండు లక్షల రుణమాఫీ పూర్తి స్థాయిలో చేయకుండ జాప్యం చేస్తుందని,రెండు లక్షల పైబడి వున్న అప్పును చెల్లిస్తే వెంటనే రుణమాఫీ చేస్తాన్నాన పాలకులు వాటిని విస్మరిస్తున్నారని రైతాంగ సమస్యల పరిష్కారం కోసం రాజీలేని సమరశీల పోరాటాలకు సమేతంగా కావాలని పిలుపునిచ్చారు. రైతు ఉద్యమాన్ని అనిసి వేసే కుట్రలు మానుకోవాలని లేకుంటే గల్లీ నుంచి ఢిల్లీ దాకా రైతుల ఐక్య ఉద్యమాలు కొన సాగిస్తామని వారు హెచ్చరించారు.పంటలకు గిట్టుబాటు ధర కల్పించేందుకు సమగ్ర వ్యవసాయ పంటల మద్దతు ధర చట్టం ఏర్పాటు చేయాలని సాదా బై నామ ద్వారా రైతులందరికీ పట్టాదారు పాస్ పుస్తకాలు ఇవ్వాలని పంటల బీమా పథకం ఏర్పాటు చేసి అమలు చేయాలని, రైతులకు హెల్త్ ఇన్సూరెన్స్ పది లక్షల వరకు వర్తింపు జరగేలా కార్డు లు ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. మహాసభలో జిల్లా అధ్యక్షులు కార్యదర్శి దొండపాటి రమేష్, కొండపర్తి గోవిందరావు సిపిఐ జిల్లా నాయకులు ఎర్రబాబు పివి రావు కూచిపూడి రవి సిపిఐ కార్యదర్శి యాస వెంకటేశ్వర్లు రైతు సంఘం మండల కార్యదర్శి తండు సోమయ్య ఎస్టియు జిల్లా నాయకులు గడల భాస్కర్ గోపాలరావు రైతు నాయకులు పెద్దమల్ల రత్తయ్య లకావత్తు రాములు భాష నాగరాజు తదితరులు పాల్గొన్నారు.అనంతరంతనికెళ్ల గ్రామ శాఖ రైతు సంఘం అధ్యక్షులుగా ఉమ్మడెల్లి సైదరావు, ప్రధాన కార్యదర్శిగా లకావత్ రాములు ఉపాధ్యక్షులుగా ఆకుతోట శంకరరావు తో పాటు జి రామారావు బి రామారావు కోశాధికారి పొట్లపల్లి నరేష్ ఆర్గనైజింగ్ కార్యదర్శి శ్రీనివాసరావు తో పాటు 13 మందిని సభ్యులుగా మహాసభలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

# పధకాల ఎంపికకు సర్వేను శర వేగంగా పూర్తి చేయాలి

### -ఎంపిక పై అభ్యంతరాలు ఉంటే గ్రామ సభల ద్వారా తెలపండి

### -జిల్లా అదనపు కలెక్టర్.పి.శ్రీజ

**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**






తెలంగాణ ప్రభుత్వం ప్రకటించిన పధకాల కోసం లబ్దిదారుల ఎంపిక గ్రామ సభల ద్వారా అమోదం పొందాల్సిందేనని జిల్లా అదనపు కలెక్టర్ పి.శ్రీజ పేర్కొన్నారు.మండల కేంద్రంలోని నేలకొండపల్లి, సింగారెడ్డి పాలెం, కొత్తకొత్తూరు,బోదులబండ గ్రామాలలో జరుగుతున్న క్షేత్ర స్థాయి సర్వే ను గురువారం పరిశీలించారు. స్వయంగా ఇళ్లకు వెళ్లి వివరాలు సేకరించారు. అదే విధంగా పొలాలకు వెళ్లి సర్వే తీరు ను పర్యవేక్షించారు.సర్వేలో తీసుకుంటున్న అంశాల గురించి అడిగి తెలుసుకున్నారు.సిబ్బంది కి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాటాడుతూ...ప్రభుత్వం ప్రకటించిన పధకాల కోసం జరుగుతున్న సర్వే ఈ నెల 19 నాటికి పూర్తి చేయనున్నట్లు తెలిపారు. 20 వ తేది నుంచి గ్రామ సభలు నిర్వహించనున్నటు పేరో న్నారు.సర్వే లో ఎంపిక చేసిన వారి జాబితాను గ్రామసభల్లో వివరిస్తారని తెలిపారు. అయితే ఏమైనా అభ్యంతరాలు ఉంటే గ్రామ సభ దృష్టికి తీసుకెళ్లవచ్చునని అన్నారు.సర్వేను పకడ్బందీగా చేపడుతున్నట్టు తెలిపారు. సర్వే బృందాలు నిర్లక్ష్యం చేయకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్ రవిబాబు, నేలకొండపల్లి తాసిల్దార్ జె మాణిక్ రావు, ఎంపీడీవో ఎం ఎర్రయ్య, ఇన్స్పెక్టర్ ఆలస్యం మధుసూదన్ రావు,ఏఈవో అరవింద్ పాల్గొన్నారు.

---

# పేదల పాలిట సీఎం రిలీఫ్ ఫండ్.. ఓ వరం లాంటిది

### -కాంగ్రెస్ జిల్లా నేత కొప్పుల చంద్రశేఖర్

### -ఖమ్మం ఎంపీ క్యాంపు కార్యాలయంలో ఎల్ఓసీ పత్రం అందజేత



**ఖమ్మం (సూర్య బ్యూరో):**

పేదలు, మధ్యతరగతి ప్రజానీకం అత్యవసర వైద్య సేవలు పొందేందుకు.. ముఖ్యమంత్రి సహాయ నిధి ( సీఎంఆర్ఎఫ్) ఒక వరం లాంటిదని కాంగ్రెస్ జిల్లా నేత కొప్పుల చంద్రశేఖర్ అన్నారు. ఖమ్మం నగరంలోని రాపర్తి నగర్ కు చెందిన ఎలగందుల విజయలక్ష్మి.. హైదరాబాద్ లోని నిజాం వైద్య, విజ్ఞాన సంస్థ (నిమ్స్)లో అత్యవసర వైద్య సేవలు పొందేందుకు.. ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి సిఫారసుతో రూ.1,05,000 ఎల్ఓసీ పత్రం మంజూరైనట్లు తెలిపారు. ఈ మేరకు గురు వారం..ఖమ్మంలోని గట్టయ్య సెంటర్ లో గల ఎంపీ క్యాంప్ కార్యాలయంలో..ఎలగందుల విజయలక్ష్మి కుటుంబ సభ్యులకు కాంగ్రెస్ జిల్లా నేత కొప్పుల చంద్రశేఖర్ ఎల్ఓసీ పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పేదలకు మెరుగైన, అత్యవసర చికిత్స అందేలా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ వహిస్తోందని అన్నారు. ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి చొరవతో.. ఇప్పటికే అనేకమందికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు మంజూరు చేశామని తెలిపారు. అన్ని వర్గాల ప్రజల సంక్షేమానికి.. ఇందిరమ్మ ప్రభుత్వం కృషి చేస్తోందని అన్నారు. ఈ కార్యక్రమంలో.. బాధిత కుటుంబ సభ్యులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.